PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక


విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 130 | 25 మంగళవారం ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari



## ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు

# విలువ జోడిద్దాం...

- అంతర్జాతీయ మార్కెట్లకు మన వ్యవసాయ ఉత్పత్తులు
- ఆంధ్రా పాప్ కార్న్, అరకు కాఫీ, కోస్తా కోకో గ్లోబల్ బ్రాండ్లుగా మారాలి
- దేశీయ రకం హైబ్రీడ్ పాప్ కార్న్ మొక్కజొన్న విత్తనాలు విడుదల
- ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు


**నూజివీడు, ఆగస్టు 24 (ప్రజా సీమ)**

మన రాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడించే ప్రక్రియను చేపడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు పిలుపునిచ్చారు. ఫుడ్ ప్రాసెసింగ్ ప్రక్రియ ద్వారా ఉత్పత్తులకు విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలిగి సంపద సృష్టికి ఆస్కారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మన వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయాలన్నదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని సీఎం స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా ముసునూరు వద్ద గార్మె పాప్ కార్నికా నాన్ జీఎంఓ హైబ్రీడ్ మెయిజ్ విత్తనాలను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. గార్మె పాప్ కార్నికా సంస్థ ఏర్పాటు చేసి దేశంలోనే అతిపెద్ద జన్యుమార్పిడి కాని ఎక్స్ పాండబుల్ పాప్ కార్న్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఉపరాష్ట్రపతితో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ..." రైతులపై ఉన్న ప్రేమ, అభిమానంతో ఏలూరు జిల్లాకు వచ్చి రైతులు పండిస్తున్న జన్యుమార్పిడి జరగని మొక్క జొన్న విత్తనాలను ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు. గార్మె పాప్ కార్న్ సంస్థ భారత నేలపైనే దేశీయంగా జన్యుమార్పిడి జరగని విత్తనాలను రైతులతో కలిసి ఉత్పత్తి చేస్తోంది. మన నూజివీడు గడ్డ నుంచే పండే పాప్ కార్న్ మొక్క జొన్న దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలతో పాటు ఇతర దేశాలకూ ఎగుమతి అవుతుంది. గార్మె పాప్ కార్న్ దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ఉత్పత్తి సంస్థగా అవతరించింది. ...మిగతా 2 లో...

## మహిళలకు తమిళ సీఎం విజయ్ వరాలు

- ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల ప్రకటన
- ట్రాన్స్ జెండర్లకు కూడా ఉచిత బస్సు సౌకర్యం

**చెన్నై,ఆగస్ట్24(ప్రజా సీమ)**



తమిళనాడు అసెంబ్లీ వేదికగా మహిళలపై ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ వరాల జల్లు కురిపించారు. ఎన్నికల హామీ మేరకు సోమవారం పలు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించనున్నట్లు సీఎం విజయ్ ప్రకటించారు. 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' పథకం కింద దీనిని అమలు చేయనున్నట్లు సీఎం విజయ్ పేర్కొన్నారు.

...మిగతా 2 లో...

## అమెరికా యుద్ధాన్ని కొనసాగిస్తే అంతే సంగతులు

- ఒక్కచుక్క చమురును కూడా సరఫారా కానివ్వం
- ఇరాన్ మరోమారు ఘాటు హెచ్చరికలు

**న్యూఢిల్లీ,ఆగస్ట్24(ప్రజా సీమ)**

అమెరికా తమపై ఆర్థిక యుద్ధాన్ని కొనసాగిస్తే ఒక్క చుక్క చమురును కూడా సరఫరా కానివ్వమని ఇరాన్ హెచ్చరించింది. ...మిగతా 2 లో...



## రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులకు సీజేపీ చీఫ్ అభిజీత్ దీప్కే లేఖ

- అన్ని రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులకు కాక్రోచ్ జనతా పార్టీ లేఖ
- విద్యను అత్యవసర ప్రాధాన్యత అంశంగా చూడాలని విజ్ఞప్తి
- ప్రభుత్వ పాఠశాలలపై రాష్ట్రాల వారీగా సమగ్ర డేటా కోరిన సీజేపీ
- విద్యా వ్యవస్థలోని లోపాలను సరిదిద్దడమే లక్ష్యమని వెల్లడి



దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను మెరుగుపరచడమే లక్ష్యంగా 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) సంస్థ కీలక ముందడుగు వేసింది. ఇందులో భాగంగా ఆ సంస్థ ప్రతినిధి అభిజీత్ దీప్కే, అన్ని రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులకు లేఖలు రాశారు. విద్యను అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా పరిగణించాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ పాఠ శాలల పనితీరు, మౌలిక సదుపాయాలు, విద్యా ర్థుల ప్రవే శాలు, ఉపాధ్యాయ ఖాళీలు వంటి కీలక అంశా లకు సంబంధించి రాష్ట్రాల వారీగా సమగ్రమైన, పారదర్శకమైన గణాంకాలను అందజేయాలని అభిజీత్ దీప్కే కోరారు. ...మిగతా 2 లో...

## తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

- పవిత్రోత్సవాలతో మరింత వైభవంగా తిరుమల

**తిరుమల,ఆగస్ట్24(ప్రజా సీమ)**

తిరుమలలో రద్దీ కొనసాగుతోంది. మరోవైపు శ్రీవారి ఆలయంలో పవిత్రో త్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభ మయ్యాయి. మొదటిరోజు పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని పవిత్ర మండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. అనం తరగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి యాగశాలలో వైదిక కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీ యర్ స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, టీటీడీ బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సమస్యలపై "తల్లెం"తగ్గేదేలే,,

## అటు రైల్వే, ఇటు పార్టీ,,,

### వైకాపాలో బూత్ కమిటీ బలోపేతానికి కృషి,,
### ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం,,
### రైల్వే సమస్యలపై గళం విప్పుతున్న వైనం,,
### ఎంపీ మిథున్ రెడ్డి ఆశీస్సులతో ప్రజలతో మమేకం,,
### జగనన్న సైన్యానికి సారథ్యం,,,
### జగనన్న గెలుపే తన గెలుపంటున్న తల్లెం భరత్ కుమార్

మిగతా 3 లో

ఏపీ బ్యూరో(ప్రజా సీమ) అధికారం ఉన్నప్పుడు కాదు అధికారం లేనప్పుడు కూడా పార్టీ అప్పగించిన పనులను, నాయకత్వం తన మీద ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తూ అటు జగనన్నకు, ఇటు మిధునన్నకు సైనికునిగా గుంతకల్లు రైల్వే డివిజన్ బోర్డు మెంబర్ గా, వైకాపా బూత్ కమిటీ రాయలసీమ కన్వీనర్ గా కొనసాగుతూ అటు రైల్వేలోను, ఇటు ప్రజా సమస్యలలోనూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను నెరవేర్చేందుకు అలుపెరగని పోరాటం చేస్తూ ప్రజా సమస్యలపై తల్లెం జోరును చూస్తుంటే జగనన్న సైనికుడు ఎలా పని చేస్తారో స్పష్టంగా అర్థం అవుతుంది. రైల్వే కోడూరు నియోజకవర్గం మంగంపేటకు చెందిన రైల్వే డీఆర్సీసీ మెంబర్, వైసీపీ రాయలసీమ బూత్ కమిటీ కన్వీనర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి ప్రజా సమస్యలపై గలమెత్తుతున్న తీరు అందరికీ ఆదర్శంగా మారుతుంది.

**డి ఆర్ సి సి మెంబర్ గా రైల్వే సమస్యలు అధికారుల దృష్టికి,,**

రైల్వే కోడూరు నియోజకవర్గం లోనే కాకుండా, రాజంపేట నియోజకవర్గం తో పాటు వివిధ ప్రాంతాలలోని రైల్వేకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రైల్వే డెవలప్మెంట్ బోర్డ్ మెంబర్ గా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఇప్పటికే రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాలలో అనేక అండర్ బ్రిడ్జిల పనితీరుపై, రైల్వే శాఖ నుండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల తో పాటు, రైల్వే కోడూరు, రాజంపేట తో పాటు మండల కేంద్రాలలో ఉన్న అనేక



చిన్న చిన్న స్టేషన్లో కూడా ప్రజలకు ఉపయోగపడే రైళ్ల నిలుపుదలకు ప్రజల తరపున ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ తనపై ఎంతో నమ్మకంతో మిధున్ రెడ్డి ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ జోడిద్దాం...

మొదటిపేజీ తరువాయి

ఈ సంస్థ ప్రతినిధుల్ని అభినందిస్తున్నాను. 17,500 మంది రైతులతో 40 వేల ఎకరాల్లో ఈ నాన్ జీఎంఓ హైబ్రీడ్ మొక్కజొన్న ఉత్పత్తి చేస్తున్నారు. నూజివీడు సమీపంలోని ముసునూరు వద్ద దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ప్రాసెసింగ్ ప్లాంట్ ను ఏర్పాటు చేయటం సంతోషదాయకం. దేశవ్యాప్తంగా పాప్ కార్న్ ఉత్పత్తిలో 70 శాతం వాటాను కలిగి ఉన్న గార్మె సంస్థకు అభినందనలు. యాంత్రీకరణ, విత్తనాలు, సాగులో సాంకేతికత, రైతుల నుంచి మొక్క జొన్న కొనుగోలు ఇలా అన్నీ వ్యవస్థీకృతంగా ఉన్నాయి. ఇప్పటి వరకూ మనం కొనుగోలు చేసిన పాప్ కార్న్‌పై పెద్ద ఎత్తున బ్రెజిల్ సహా ఇతర దేశాలకు వెళ్లింది. ఇక నుంచి మన దేశంలోనే ఈ సంపద ఉంటుంది. ఒక్క ఆసియానే కాదు గ్లోబల్ మార్కెట్ కు కూడా మన పాప్ కార్న్ ఎగుమతి కావాలి. ఆంధ్రా పాప్ కార్న్, అరకు కాఫీ తాగేలా రైల్వే స్టేషన్లలోనూ కౌంటర్లు ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతాం. కొండవీటి కొయ్య బొమ్మలు లాంటి స్వదేశీ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు వెళ్లాలి. కేంద్రం, రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ఆర్థిక శక్తిగా, రైతుల్ని ఎంట్రప్రెన్యూర్లుగా చూస్తున్నాం. రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు విలువ జోడించి ఎగుమతి చేయాలన్నదే మా లక్ష్యం. పసుపు, మిరప, మొక్క జొన్న, ఆక్వా తదితర ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌కు చేరాలి. వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ప్రాసెస్ చేసి విలువ జోడించి ఓ మంచి బ్రాండ్‌తో అంతర్జాతీయ మార్కెట్లకు తరలిద్దాం. అప్పుడే విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలుగుతుంది." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.'ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న వాటిలో కేవలం 10 శాతం మాత్రమే ప్రాసెసింగ్ చేయగలుగుతున్నాం. ప్రాసెసింగ్ పెంచితే అధిక సంపదను ఆర్జించే అవకాశం ఉంటుంది. ప్రత్యేకించి యువత ఈ రంగంపై దృష్టి పెట్టాలి. ప్రతి కుటుంబంలో ఓ పారిశ్రామిక వేత్త రావాలి. మన వద్ద ఉత్పత్తి అయ్యే వాటిని గ్లోబల్ ప్రాడెక్ట్సుగా అభివృద్ధి చేయాలి. ఆహారపు అలవాట్ల అనుగుణంగా పంటలు కూడా మారాలి. నూజివీడు వద్ద ఇప్పుడు పామాయిల్, కోకో ఆక్వా లాంటి వాణిజ్య పంటలు పెరిగాయి. వ్యవసాయంతో పాటు ఉద్యాన పంటల్లో మనం అగ్రగామిగా మారాం. వచ్చే 20-30 ఏళ్లలో ఎలాంటి పంటలు ఉండాలి, ఎలాంటి ఆర్థిక వ్యవస్థ ఉండాలో మనం నిర్దేశించుకుందాం. రాయలసీమను కూడా ఉద్యాన పంటల హబ్ గా మార్చేలా కార్యాచరణ చేపట్టాం. రూ.1 లక్ష కోట్ల వ్యయంతో ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులతో రాయలసీమను అభివృద్ధి చేస్తున్నాం. రూ.35 వేల కోట్లతో 36 సాగు ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తాం. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం ఉన్నా గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి పంటలను కాపాడాం. చింతలపూడి ప్రాజెక్టును పూర్తి చేస్తే ఈ ప్రాంత భవిష్యత్తు కూడా మారుతుంది. వెలిగొండ ప్రాజెక్టు ను ఈ నెలాఖరులోనే ప్రారంభించి మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాకు నీరు ఇస్తాం. ఎల్ నినో వల్ల నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉంది. పప్పు ధాన్యాల లాంటి ప్రత్యామ్నాయ పంటలు వేసేలా చర్యలు చేపట్టాం. రైతులు కూడా సహకరించి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిస్తున్నాను. నీటి భద్రత సాధించి ప్రతి ఎకరాకూ నీరు ఇచ్చేలా చర్యలు చేపడతాం. దేశం అంతా నదుల అనుసంధానం జరిగి నీటి సద్వినియోగం జరగాలన్నది ఎన్డీఏ ప్రభుత్వ ఆలోచన. గోదావరి- కృష్ణా, తుంగభద్ర, పెన్నా- కావేరీ నదులను అనుసంధానించటం ద్వారా 4 రాష్ట్రాల్లో సమస్య పరిష్కారం అవుతుంది. కష్టకాలంలో అన్ని ప్రాంతాల్లో ఆయకట్టు స్థిరీకరణ, తాగునీరు అందించే అవకాశం ఉంటుంది. గంగా, మహానది, గోదావరి నదుల్ని కూడా అనుసంధానించుకుంటే వేల టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకోగలం. అప్పుడు దేశానికి తిరుగులేదు. నీటి భద్రత సాధిస్తే దేశ అభివృద్ధి అన్‌స్టాపబుల్." అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నారాలోకేష్, కె. అచ్చెన్నాయుడు, కొలుసు పార్ధసారధి తదితరులు హాజరయ్యారు.

# అమెరికా యుద్ధాన్ని కొనసాగిస్తే అంతే సంగతులు

మొదటిపేజీ తరువాయి

హోర్ముజ్ జలసంధి విషయంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇరాన్ అత్యున్నత జాతీయ భద్రతా మండలి కార్యదర్శి మొహ్సెన్ రెజాయీ ఈ హెచ్చరిక చేశారు. ఇరాన్‌పై అమెరికా కొత్త ఆర్థిక ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో రెజాయీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఆర్థిక యుద్ధం కొనసాగితే హోర్ముజ్ జలసంధి ద్వారా మాత్రమే కాకుండా పర్షియన్ గల్ఫ్ నుంచి కూడా ఒక్క చుక్క చమురునూ ఎగుమతి చేయనీయమని రెజాయీ హెచ్చరించారు. అమెరికా ఆర్థిక చర్యలకు మద్దతు ఇచ్చే లేదా వాటిలో భాగస్వాములయ్యే దేశాలను కూడా ఇరాన్ శత్రువులుగా పరిగణిస్తుందని రెజాయీ హెచ్చరించారు. అలాంటి దేశాలపై ప్రతీకార చర్యలు తీసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మరోవైపు ఇరాన్‌పై అమెరికా భారీ ఆర్థిక ఆంక్షలకు సిద్ధమవుతోంది. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఈ చర్యలను 'ఎకనామిక్ డీ-డే'గా అభివర్ణించారు. ఇరాన్‌తో వాణిజ్యం కొనసాగించే దేశాలు, సంస్థలపై కూడా కొత్త ఆంక్షలు విధించే అవకాశం ఉందన్నారు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థపై గరిష్ఠ ఒత్తిడి తీసుకురావడమే తమ ఉద్దేశమని వాషింగ్టన్ చెబుతోంది. అయితే ఇరాన్ మాత్రం ఈ ఆంక్షలను ఎదుర్కొంటామని స్పష్టం చేస్తోంది. ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ ఇప్పటికే కఠిన వైఖరి అవలంబిస్తోంది. ఈ మార్గంలో నౌకల రాకపోకలు భారీగా తగ్గాయి. ఈ వారాంతంలో 20 కంటే తక్కువ వాణిజ్య నౌకలు మాత్రమే హోర్ముజ్ గుండా వెళ్లినట్లు నౌకాయాన సమాచారం వెల్లడించింది. హోర్ముజ్ ద్వారా చమురు రవాణాకు అంతరాయం ఏర్పడితే ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

# తెలంగాణ సాయుధ పోరాట వీరుడు, కార్మిక నాయకుడు, ఉర్దూ కవి ముఖ్దుం మొహియుద్దీన్

## -నేడు అయన వర్థంతి

(ప్రజా సీమ)

తెలంగాణ సాయుధ పోరాట వీరుడు, కార్మిక నాయకుడు, ఉర్దూ కవి ముఖ్దుం మొహియుద్దీన్ ..ఆయన 1908 ఫిబ్రవరి 4న మెదక్, హైదరాబాద్ స్టేట్ లో ఆయన జన్మించారు. బతకడానికి పెయింటింగ్స్, సినిమా తారల ఫొటోలు అమ్మాడు. ట్యూషన్లు చెప్పాడు, పత్రికల్లో పనిచేశాడు. ఆయన రాసిన 'గోథే ప్రేమ లేఖలు' 'మక్తబా' అనే స్థానిక ఉర్దూ పత్రిక అచ్చేసింది. ఉస్మానియా యూనివర్సిటీలో మఖ్దూమ్ (1934-37) హాస్టల్‌లో ఉండేవాడు. అక్కడ తన తొలి కవిత 'టూర్' 1934లో రచించాడు. మఖ్దూమ్, కవి గా, నాటక రచయితగా, నటుడిగా ప్రసిద్ధుడయ్యాడు. 1934లో బెర్నార్డ్ షా నాటకానికి 'హోష్ కె నా ఖూన్' అనే ఉర్దూ అనుసరణ రాసి హైద్రాబాద్‌లో రవీంద్రనాథ్ ఠాగూర్ సమక్షంలో ప్రదర్శించాడు. గురుదేవులు ఆ నాటకం చూసి ఆనందం పట్టలేక, నాటక ప్రదర్శన అయిపోగానే స్టేజిపైకి వెళ్ళి మఖ్దూమ్‌ని అభినందించి, తన శాంతినికేతన్‌కు వచ్చి చదువుకోవాల్సిందిగా ఆహ్వానించాడు. మఖ్దూమ్ 'మర్షదే కామిల్' అనే మరో నాటకం రాశాడు. 1937లో మఖ్దూమ్ తన 29వ యేట ఎం.ఎ. డిగ్రీ తీసుకున్నాడు. 'ఉర్దూ నాటకం'పై ఒక పరిశోధన పత్రం కూడా రాశాడు. హైకోర్టు పక్కన గల సిటీ కాలేజీలో అధ్యాపకుడిగా ఉద్యోగం దొరికింది. కమ్యూనిస్టు రహస్య పత్రిక 'నేషనల్ ఫ్రంట్' సంపాదించి చదివేవాడు. 1930-40లలో హైద్రాబాద్‌లో 'స్టూడెంట్స్ యూనియన్' ప్రారంభించాడు. 1940లో తన సహచరులతో కలిసి కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. చంద్ర రాజేశ్వరరావు, గులాం హైదర్, రాజ బహదూర్ గౌర్, హమీదలీ ఖాద్రీ లాంటి నాయకులతో కలిసి పనిచేస్తుండేవాడు."రైతుకు రొట్టె నివ్వని పొలమెందుకు, కాల్చేయండి ప్రతి గోధుమ కంకిని!" అనే ఇక్బాల్ కవితను నినదించేవాడు. అక్తర్ హుస్సేన్ రాయ్‌పురి, సిబ్తె హసన్‌లతో కలిసి హైద్రాబాద్‌లో 'అభ్యుదయ రచయితల సంఘం' స్థాపించాడు. సరోజినీ నాయుడు నివాసమైన గోల్డెన్ త్రెషోల్డ్లో డాక్టర్ జయసూర్య, జె.వి.నరసింగరావులతో కలిసి సాహిత్య, సామాజిక, రాజకీయ అంశాలపై చర్చలు జరుపుతుండేవాడు. చార్మినార్ సిగట్ ఫ్యాక్టరీ, బట్టల గిర్నీ, అల్విన్, షాబాద్ సిమెంట్, ఎన్ ఎస్సార్ రైల్వే ఎంప్లాయిస్, ఎలక్ట్రిసిటీ, సి.డబ్ల్యు.డి. మున్సిపాలిటీ, బటన్ ఫ్యాక్టరీ వంటి వందల కంపెనీల్లోని కార్మిక సంఘాలకు మఖ్దూమ్ అధ్యక్షుడయ్యాడు. అహో రాత్రులు వారి సంక్షేమం కోసం కృషి చేశాడు. స్టేట్ అసెంబ్లీలో మాట్లాడినా, బయట కార్మిక సంఘాలలో మాట్లాడినా ఆయన వాగ్ధాటికి ఎదురుండేది కాదు. విషయం సూటిగా, స్పష్టంగా, దృఢంగా, బలంగా చెప్పేవాడు. నల్లగొండ జిల్లా హుజూర్ నగర్ నుండి శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957లో మెదక్ నుండి పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయాడు. శాసనమండలికి ఎన్నికై 1969లో కన్నుమూసే దాకా కమ్యూనిస్టు నేతగా ఆ పదవిలో కొనసాగాడు.మఖ్దూం కార్మిక నాయకుడు, శాసన మండలి సభ్యుడు. ఫాసిజానికి వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకోసం క్రియాశీలంగా రాజకీయాల్లో పాల్గొన్నాడు. అందరూ కలిసి భోజనం చేసే దస్తర్‌ఖాన్ల గురించి కల గన్నాడు. ప్రగతిశీల భావాలతో పీడితుల పక్షాన కలమెత్తి నమ్మిన సిద్ధాంతానికి జీవితాన్నంకితం చేసి అమరుడైనాడు. కమ్యూనిస్టు అయిన మఖ్దూం. మతాన్ని దూషించలేదు అనుసరించలేదు. హైద్రాబాద్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ శాఖకు తొలి కార్యదర్శి. నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రపంచ ప్రసిద్ధ తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య పాత్రధారి. సాయుధ పోరాటానికి ముందు కారాగార శిక్షలు, పోరాటం తర్వాత అజ్ఞాత వాసం.హైద్రాబాద్ రాష్ట్ర శాసనసభ్యుడు (1952) శాసనమండలి సభ్యుడు, ప్రతిపక్ష నేత (1956-1969), భారత కార్మిక వర్గ విప్లవ చరిత్రలో ముఖ్య పాత్రధారి. ఎఐటియుసికి




జాయింట్ సెక్రటరీ.నిజాముకు వ్యతిరేకంగా తెలంగాణా సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించాడు. ఢిల్లీలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ సమాఖ్య (ఎ.ఐ.టి.యు.సి.) జాయింట్ సెక్రటరీగా కొంత కాలం ఢిల్లీలో ఉన్నాడు.1952-55 మధ్య చైనా, సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలు, ఆఫ్రికన్ దేశాలు తిరిగి వచ్చాడు. ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య ప్రధాన కార్యాలయం వియాన్నాలో (1953-54) పనిచేశాడు.1969, ఆగష్టు 25 తేదీన గుండెపోటుతో ఢిల్లీలో చనిపోయాడు. ఆయన పేరిట హైద్రాబాద్, హిమాయత్‌నగర్‌లో సి.పి.ఐ. రాష్ట్ర కార్యాలయం మఖ్దూమ్ భవన్ నిర్మించారు .

# ఇనుముల కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ

(ప్రజా సీమ)



గత నెల 25న అనారోగ్యంతో మృతి చెందిన మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ తల్లి ఇనుముల గౌరమ్మ నెల మాసికం సందర్భంగా సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్,మంథని మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్ట శైలజ లు ఇనుముల సతీష్ ను వారి కుటుంబాన్ని పరామర్శించారు, మృతికి గల కారణాలు తెలుసుకొని గౌరమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.గత నెల 24 న సికింద్రాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మా అమ్మ దగ్గరకు రాగా సరిగ్గా నెల తర్వాత తల్లిని కోల్పోయి దుఃఖ సాగరంలో ఉన్న నన్ను దాదాపు 26 ఏండ్ల తర్వాత మా ఇంటికి వచ్చి నన్ను , మా కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దంపతులకు ఇనుముల సతీష్ వారి కుటుంబ సభ్యుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# యువతే దేశ భవిష్యత్‌కు కీలకం

మొదటిపేజీ తరువాయి

యువత ఉద్యోగాలకు సంబంధించి ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. సీఎం చంద్రబాబు ముందు చూపుతో తీసుకొచ్చిన కంప్యూటర్ వలనే ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. మాటామంతి కార్యక్రమంలో బహిరంగంగా మాట్లాడలేని వారికి ఫోన్ నంబర్, మెయిల్ ఐడి ద్వారా తనతో చర్చించవచ్చని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.

# పులివెందుల తాగునీటి పథకానికి పునరుజ్జీవం

మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పనులను తిరిగి గాడిలో పెట్టి వేగవంతంగా పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. దాదాపు రూ. 426 కోట్ల విలువైన 96 శాతం పనులు పూర్తి చేసి నిబద్ధత చాటుకున్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణంఏడు మండలాల పరిధిలో ఐదున్నర లక్షల మంది ప్రజల దాహార్తి తీర్చే లక్ష్యంతో రూ. 480 కోట్ల అంచనా వ్యయంతో జల్ జీవన్ మిషన్ కింద ప్రారంభమైన పులివెందుల మెగా వాటర్ గ్రిడ్ పథకం పనులు గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు సమృద్ధిగా ఉన్నప్పటికీ పనులను ముందుకు తీసుకువెళ్లే అంశంలో శ్రద్ధ చూపలేదు. చేపట్టిన పనుల్లో కూడా నాణ్యత లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జల్ జీవన్ మిషన్ పనుల మీద జరిగిన తొలి సమీక్షలోనే పవన్ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పథకాలను సైతం ప్రాధాన్య క్రమంలో ముందుకు తీసుకువెళ్లాలని అధికారులకు సూచించారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి జల్ జీవన్ మిషన్ గడువు కూడా పూర్తి కావడంతో, కేంద్రం వద్ద ఉన్న మిగులు నిధులు ఖర్చు చేసేందుకు వీలు లేకుండా పోయింది. ఉప ముఖ్యమంత్రివర్యులు, కూటమి నాయకులు చేసిన ప్రయత్నాల ఫలంగా జల్ జీవన్ మిషన్‌ను మరో 4 ఏళ్ల పాటు పొడిగించేందుకు కేంద్రం అంగీకారం తెలపడంతో పులివెందుల మెగా తాగునీటి సరఫరా పథకం తిరిగి ఊపిరి పోసుకుంది.అప్పటి నుంచి కళ్యాణ్ ప్రత్యేక చొరవతో దాదాపు రూ. 280 కోట్లు ఒక్క పులివెందుల పథకానికే కేటాయించి వేగంగా పనులు చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో అరకొర పైప్‌లైన్లు వేయడం మినహా పెద్దగా పనులేమీ పూర్తి కాలేదు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 96 శాతం పనులు పూర్తి చేశారు. అందులో పులివెందుల, సింహాద్రిపురం మండలాలకు ఇప్పటికే ఈ పథకం ద్వారా తాగునీరు అందుతోంది. పులివెందుల పట్టణానికి సంబంధించిన పనులు కూడా 100 శాతం పూర్తయ్యాయి. లింగాల మండలం పరిధిలో 27 ఆవాసాలకు గాను 24 ఆవాసాలకు త్వరలో తాగునీరు అందుతోంది. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులో కీలకమైన ఇంటేక్ వెల్ పునరుద్ధరణ పనులు పూర్తి కాగా, 65 మిలియన్ లీటర్ల నీటి శుద్ధి ప్లాంట్లు కూడా అందుబాటులోకి వచ్చాయి. 1,111 కిలోమీటర్ల పైప్‌లైన్‌కు గాను 1,106 కిలోమీటర్ల నిర్మాణం పూర్తయ్యింది. ఓవర్‌హెడ్ ట్యాంకులు, గ్రౌండ్ లెవల్ రిజర్వాయర్ల నిర్మాణం కూడా దాదాపు తుది దశకు చేరింది. కూటమి ప్రభుత్వం తాగు నీరు వంటి ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చేందుకు రాజకీయాలకు అతీతంగా ముందుకు వెళ్లాలని పవన్ చేసిన నిర్దేశం మేరకు పులివెందుల మెగా వాటర్ గ్రిడ్ పనులను గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులు వేగంగా ముందుకు తీసుకువెళ్తున్నారు.

# కొండా సురేఖ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన

మొదటిపేజీ తరువాయి

షోకాజ్ నోటీసుకు మంత్రి కొండా సురేఖ ఇప్పటికే లిఖితపూర్వక సమాధానం సమర్పించారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగతమని, ఆ అంశానికి తనను బాధ్యురాలిని చేయవద్దని వివరణలో పేర్కొన్నట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో, పార్టీ క్రమశిక్షణ విషయంలో ఎవరూ అతీతులు కారని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# మహిళలకు తమిళ సిఎం విజయ్ వరాలు

మొదటిపేజీ తరువాయి

లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు నేరుగా జమ అయ్యేలా పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ ఉచిత ఎల్‌పీజీ సిలిండర్ల పథకాన్ని వచ్చే ఏడాది పొంగల్ పండుగ నుంచి అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ పథకం కింద సుమారు 1.30 కోట్ల కుటుంబాలకు లబ్ది చేకూరనుంది. అలాగే రాష్ట్ర ఖజానాపై ఏడాదికి సుమారు రూ.4,000 కోట్ల వ్యయం పడనుంది. మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని మరింత విస్తరిస్తూ 'వెత్రి పయన తిట్టం' పథకాన్నీ సీఎం విజయ్ ప్రకటించారు. ఈ పథకం ద్వారా ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రకటించడంతో పాటు మహిళల కోసం దీని పరిధిని విస్తరించారు. ఇకపై ఎక్స్‌ప్రెస్, లిమిటెడ్ స్టాప్ సర్వీస్, డీలక్స్ సర్వీసుల బస్సుల్లోనూ మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించనున్నారు. ఉచిత ప్రయాణం పొందేందుకు ఆదాయ పరిమితి, ప్రయాణాల సంఖ్యపై ఎలాంటి నిబంధనలు ఉండవని సీఎం స్పష్టం చేశారు. కాగా, గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2 నుంచి ఈ పథకం అమల్లోకి రానుందని తెలిపారు. అలాగే, అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ మరో సంచలన నిర్ణయం ప్రకటించారు. చెన్నై శివార్లలోని పరందూర్‌లో రెండో విమానాశ్రయం నిర్మించాలన్న ప్రతిపాదనను తమ ప్రభుత్వం విరమించుకుంటున్నట్లు తెలిపారు. విమానాశ్రయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేస్తున్న వారికి తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.'పరందూర్ విమానాశ్రయ ప్రాజెక్టును విరమించుకుంటున్నాం.ప్రతిపాదిత విమానాశ్రయానికి వ్యతి రేకంగా పోరాడుతున్న నిరసనకారులకు నేను అండగా ఉంటా' అని విజయ్ పేర్కొన్నారు.

# రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులకు సీజేపీ చీఫ్ అభిజీత్ దీప్కే లేఖ

మొదటిపేజీ తరువాయి

దేశంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రస్తుత దుస్థితిపై సీజేపీ ఆందోళన వ్యక్తం చేసింది. వివిధ రాష్ట్రాల్లోని పాఠశాలల స్థితిగతులను బేరీజు వేయడానికి, వ్యవస్థలోని లోపాలను గుర్తించి సరిదిద్దడానికి ఈ సమాచారం ఎంతో దోహదపడుతుందని సంస్థ అభిప్రాయపడింది.వివిధ రాష్ట్రాల నుంచి సేకరించిన ఈ సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా విద్యా వ్యవస్థలో గుణాత్మక మార్పులు తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టవచ్చని అభిజీత్ దీప్కే తన లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యారంగంలో జవాబుదారీతనం, పారదర్శకతను పెంపొందించడమే ధ్యేయంగా సీజేపీ ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

# సంపాదకీయం

## ధరాఘాతంపై సమీక్షించని పాలకులు

పాలక పార్టీలకు రాజకీయాలు తప్ప ప్రజల సమస్యలు పట్టడం లేదు. ఓట్లకోసం పథకాలను తీసుకుని వెళ్లడం, మధ్యతరగతి ప్రజలపై భారం మోపం తప్ప కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరు మారడం లేదు. రాజకీయ పార్టీలు కూడా ఉచిత హామీలపై పాలక పార్టీలను నిలదీయడం తప్ప, ధరలఅపై ధర్నాలు చేసిన సందర్భాలు కనిపించడం లేదు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెవలడమెలా అన్న ప్రణాళికలు సిద్ధం చేసుకుంటు న్నారు. ఇందుకు అధికారంలో ఉన్న ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. కేంద్రంలోని బిజెపి నేతృత్వం లోని ఎన్‌డిఎ తీరు కూడా అదే విధంగా ఉంది. తాము చేసిందే పాలన అన్న విధంగా ప్రచారం చేసుకుంటు న్నాయి. నిత్యావసర ధరలు మొదలు, సిమెంట్, విమానయాన ధరుల అందనంత ఎత్తుకు పోతున్నాయి. దీంతో పేద మధ్యతరగతి ప్రజలు నకరయాతన పడుతున్నారు. ఒకటని లేకుండా క్రమంగా ధరలు పెంచే స్తున్నారు. చక్కెర, బెల్లం, పూలు, పండ్లు.. ఇలా ప్రతి వస్తువు ధర అమాంతం పెరిగిపోతోంది. ఎల్‌నినో బూచి చూపి ఫైన్ రైస్ రకం బియ్యం అమాంతంగా పెంచేశారు. కిలో 80 రూపాయాలకు బియ్యం ధరలు ఎగబాకాయి. బహిరంగ మార్కెట్లో సన్నరకాల ధాన్యం లభ్యత తగ్గడం..కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరగడం, సరఫరా వ్యవస్థలో ఒత్తిడి.. ధరల పెరుగుదలకు కారణాలని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మరోవైపు పౌరసరఫరాల సంస్థ అవసరాలకు మించి సేకరించిన ధాన్యం సుమారు 20 లక్షల టన్నుల వరకు ఉండగా..అందులో అధిక మొత్తంలో సన్నాలే ఉన్నాయి. ఈ వడ్లను వేలంలో అమ్మే పక్రియకు స్పందన రాకపోవడంతో సరకంతా మిల్లర్లు, గోదాముల దగ్గరే ఉండటం కూడా మరో కారణమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. చింతపండు రెండువందలకు పైనే పెరిగింది, చక్కర ధరలు కూడా మెల్లగా పెంచుతూ.. అనూహ్యంగా పెరిగాయి. అందరూ ప్రీ డయాబిటిక్ కనుక వీటి ధరలు పెరిగినా ఫర్వాలేదని బీహార్‌కు చెందిన ఓ మంత్రి ఎకసక్కెంగా మాట్లాడారు. నిజానికి పాలకులు చేస్తున్న దుబారా ఖర్చులకు మాత్రం కళ్లెం పడడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేంటి వంటకు,పూజలకు ,పెళ్ళిల్ళ వరకు అవసరమయ్యే అన్ని వస్తువుల ధరలు భగ్గుమంటున్నాయి. ఉల్లిగడ్డ నెలరోజుల్లోనే దాదాపు రెట్టింపైంది. జులై నాలుగో వారంలో కిలో రూ.22-26 ఉంటే.. ఇప్పుడు రూ.45-52కి చేరింది. జూన్ మొదటి వారంతో పోలిస్తే వెల్లుల్లి కిలో ధర రూ.120-130 నుంచి రూ.250 అంటే దాదాపు వంద శాతం వరకు పెరిగింది. ఎండుమిర్చి రూ.240 నుంచి రూ.300కి చేరింది. వంటనూనెల ధరలు కూడా భగ్గుమంటున్నాయి. లీటర్ నూనె ప్యాకెట్ 175కు చేరింది. బెల్లం కేజీకి రూ.55 నుంచి రూ.70-75కి పెరిగింది. పండగలు, శుభాకార్యాల్లో పిండివంటలు తప్పనిసరైన నేపథ్యంలో ఇది మరో భారమైంది. ఇక పెళ్లిళ్లు.. బోనాలు, శ్రావణమాస పూజల నేపథ్యంలో పూలకు గిరాకీ ఏర్పడగా..వ్యాపారులు దాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. బోనాలు ఒక్కో ప్రాంతంలో ఒక్కోసారి జరుగుతుండటంతో ఆ సమయాల్లో ప్రాంతాల వారీగా పెంచేస్తు న్నారు. బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కనీసం పుస్తెలు చేయించే పరిస్తితి కూడా లేకుండా పోతోంది. బంగారనం ధరల మాఫియా ప్రపంచాన్ని శాసిస్తోంది. బంగారం షాపుల వారు కల్తీల, తరుగు, జిఎస్టీ పేరుతో దోచేస్తున్నారు. పెళ్లి బడ్జెట్‌లో బంగారం పెద్ద భాగం. పెరిగిన ధరలతో మంగళసూత్రం సహా ఆభరణాల కొనుగోలు ఖర్చు తలచుకుంటేనే భయమేస్తోందని పెళ్లిళ్లు చేసే కుటుంబాలు ఆవేదన వ్యక్తంచేస్తు న్నాయి. ఇక నిత్యం వాడుకునే ఉల్లిగడ్డ ధరలు కూడా అనూహ్యంగా పెరిగాయి. కిలో 45కు తక్కువగా అమ్మడం లేదు. ఇదే కోవలో ఎండుమిర్చి, వెల్లుల్లి ధరలు కూడా భయపెడుతున్నాయి. ఇలా చెప్పకుంటూ పోతే ధరల జాబితా చాంతాండంత తయార వుతోంది. ఇక ఇల్లు కట్టుకునాలనుకునే వారికి సిమెంటు,స్టీలు, ఇటుక, ఇసుక ధరలు చిర్రెత్తిస్తున్నాయి. ఇకపోతే మందుల ధరలు, ఆస్పత్రుల ఖర్చులు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే నిత్యావసర ధరల పెరుగుదల కారణంగా సామాన్యుడి నెలవారీ ఇంటి ఖర్చు అమాంతంగా పెరగడంతో తలపట్టుకునే పరిస్థితి వచ్చింది. అయితే ఉత్పత్తి తగ్గడం, సరఫరా ప్రభావం వంటికారణాలతో వ్యాపారులు రోజుకో లెక్క చెబుతున్నారు. ఇలా ధరలు పెరుగుతున్నా కేంద్ర రాష్ట్రాలు సమీక్షించడం లేదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవడం లేదు. వ్యాపారులను నిలదీయడం లేదు. జనాభాకు తగ్గట్లుగా పంటుల పండుతున్నాయా లేదా అన్నది చూడడం లేదు. దేశంలో ఏయే పంటలు ఎంత పండుతున్నాయి..ఎంతెంత నిల్వలు ఉంటున్నాయో లెక్కలు వేయడం లేదు. ఏ సరుకు ఎక్కడి నుంచి ఎక్కడికి పోతేందో గమనించడం లేదు. బ్లాక్ మార్కెటీర్లను అదుపు చేయడం లేదు. ఇక విమాన ప్రయాణాన్ని సామాన్యులకు చేరువ చేస్తామిన గొప్పలు చెబుతున్న మోడీ సర్కార్ విమాన ధరలను గమనించడం లేదు. విమాన సంస్థలు మూతపడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇలాంటి వారంతా పాలకులుగా ప్రజలకు ఏం సందేశం ఇస్తారో చెప్పాలి. నిరసనలు చేసేవారు ధరల పెరుగుదలపై నిలదీయాలే తప్ప రాజకీయ ప్రయోజానాల కోసం కాదు. విపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తన బాధ్యతను పూర్తిగా విస్మరించింది. పార్లమెంట్ సమావేశాలను కేవలం ఆందోళనతో భ్రష్టు పట్టించింది. ఇది కూడా ప్రజలపై భారం మోపే చర్య తప్ప మరోటి కాదు. ఇవన్నీ కూడా ప్రజలు గమనించాలి. ప్రజాప్రతినిదులు వచ్చినప్పుడు ప్రలే నిలదీయాలి. అప్పుడైనా చలనం వస్తుందేమో చూడాలి.

# ఇంటింటికి తెలుగుదేశం - గడపగడపకు హరిప్రసాద్

**సిద్ధవటం (ప్రజా సీమ)**

రాజంపేట నియోజకవర్గం ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు సిద్ధవటం మండలం మాధవరం వన్ గ్రామంలోని బూత్ నెంబర్ 33 మరియు 34 అలాగే 32 ల యందు గడపగడపకు వెళుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని సిద్ధవటం మండల ఐటీడీపీ అధ్యక్షులు మరియు యూనిట్ ఇన్చార్జ్ పెగడ హరి ప్రసాద్ ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాలనలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని అనేక పథకాలను, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు విరివిగా సాగిస్తున్నాయని, అలాగే ఈ కార్యక్రమాలతో పాటు ప్రజల యోగక్షేమాలను వారి ఇంటి వద్దకే వెళ్లి కనుక్కొని సమస్యలకు పరిష్కారం చూపే విధంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళిక బద్ధంగా అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజల భవిష్యత్తు తరాల వారికి అందే విధంగా చర్యలు రూపొందించి కార్యాచరణ జరుగుతున్నదని వివరించారు. ఈ కార్యక్రమాలన్నీ నిర్వహించడంలో కార్యకర్తలది ముఖ్య భూమికగా వారు అభివర్ణించారు. కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీ గౌరవం ఇచ్చే విధంగా మై టిడిపి యాప్ ను ఎన్నడూ ఎన్నడూ లేని విధంగా టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ తీసుకొచ్చారని ఈ యాప్ ప్రజలకు మరియు ప్రభుత్వానికి పార్టీకి అనుసంధానంగా రానున్న కాలంలో నిలవనున్నదని తెలిపారు.ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త మై టిడిపి యాప్ ను తప్పనిసరిగా ఉపయోగించి వారు నిర్వహిస్తున్న రోజు వారి కార్యక్రమాలను పార్టీ కార్యక్రమాలను యాప్ నందు పొందుపరచవలసిందిగా మరి మరి కోరారు.ప్రస్తుతం మనకు జరుగుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో కూడా బిఎల్ఓ లతో మన పార్టీ రూపొందించిన బిఎల్ఏలు ఎంతో శ్రద్ధగా పనిచేసే ప్రతి ఓటర్ను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురికాకుండా రక్షించుకున్నారని ఇప్పుడు మరల తొలగించబడిన ఓటర్లను కూడా వెరిఫికేషన్ చేసి రాజంపేట నియోజకవర్గం లో ఏ ఓటరు కూడా అన్యాయంగా ఓటరు జాబితా నుంచి తొలగించకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. ఇప్పుడు జరగబోతున్న జరుగుతున్న డోర్ టు డోర్ కార్యక్రమాన్ని రానున్న ఎన్నికలకు ప్రచార సాధనంగా కూడా ఉపయోగించుకుని పార్టీ శ్రేణులు ముందుండి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని అదేవిధంగా కొత్త ఓటర్లను చేర్పించే విధానంలో జెన్జీకి ప్రతి ఒక్కరూ సహాయపడే విధంగా ఉండాలని హరి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు బూత్




కన్వీనర్లు మాడా రామకృష్ణ, సుబ్బరాయుడు, వెంకటేష్, సుబ్బరామయ్య,నరసింహ, ఖాదర్ బాషా, కమల్ బి, అబ్దుల్ మొదలగు యువ నాయకులు అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలపై "తల్లెం" తగ్గేదేలే,,

మొదటిపేజీ తరువాయి





రైల్వే కోడూరు నియోజకవర్గం లోనే కాకుండా, రాజంపేట నియోజకవర్గం తో పాటు వివిధ ప్రాంతాలలోని రైల్వేకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రైల్వే డెవలప్మెంట్ బోర్డ్ మెంబర్ గా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహిస్తున్నారు. ఇప్పటికే రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాలలో అనేక అండర్ బ్రిడ్జిల పనితీరుపై, రైల్వే శాఖ నుండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల తో పాటు, రైల్వే కోడూరు, రాజంపేట తో పాటు మండల కేంద్రాలలో ఉన్న అనేక చిన్న చిన్న స్టేషన్లో కూడా ప్రజలకు ఉపయోగపడే రైళ్ల నిలుపుదలకు ప్రజల తరపున ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ తనపై ఎంతో నమ్మకంతో మిధున్ రెడ్డి ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ శభాష్ అనిపించుకుం టున్నారు.

### పార్టీకి సైనికుడిగా,,,

వైసీపీ పార్టీలో సైనికునిగా రాయలసీమ వైకాపా బూత్ కమిటీ కన్వీనర్ గా నిరంతరం అనేక ప్రాంతాలలో బూత్ కమిటీ లను బలోపేతం చేస్తూ రానున్న ఎన్నికల్లో వైసిపి బలోపేతానికి అలుపెరగని సైనికునిగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి పనిచేస్తున్నారు. ఇప్పటికే పార్టీలో పని చేస్తూనే అటు ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళుతూ ఇటు తనకు అప్పగించిన బూత్ కమిటీల బలోపేత బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీలో ఎటువంటి బాధ్యతలు ఇచ్చినా తగ్గేదేలే అని నిరూపించుకుంటున్నారు.

### స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి,,

అటు పార్టీ, ఇటు రైల్వే బాధ్యతలతో పాటు స్థానిక సమస్యలపై కూడా పల్లెం భరత్ కుమార్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు తన గళం విప్పుతూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అలాగే తన సొంత ప్రాంతమైన మంగంపేటలో ఉన్న సమస్యలపై గాని, మంగంపేటలో జరుగుతున్న అవినీతిపై కానీ, అభివృద్ధి కార్యక్రమాల్లో జరుగుతున్న అవినీతిపై కానీ, స్థానికులకు ఏపీఎండిసి స్కూల్లో మొండి చేయి చూపుతున్న విధానాన్ని కానీ, మంగంపేట ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై కానీ నిరంతరం పోరాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తల్లెం భరత్ కుమార్ రెడ్డి తగ్గేదేలే అని నిరూపించుకుంటున్నారు. మొత్తానికి రైల్వేకోడూరు నియోజకవర్గంలో అటు జగనన్నకు, ఇటు మిధునన్నకు తగ్గ శిష్యుడే తయారయ్యాడు.










# ఖాజీపేట ఫ్రెండ్స్ సేవా సంస్థ నూతన కమిటీ ఏర్పాటు

ఖాజీపేట (ప్రజా సీమ )



ఖాజీపేట ఫ్రెండ్స్ సేవా సంస్థ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. సంస్థ రిజిస్ట్రేషన్ నంబర్ 205/2026గా నమోదైంది. అధ్యక్షులుగా షేక్ హాజీ గౌస్, ఉపాధ్యక్షులుగా షేక్ మహబూబ్ బాషా, జనరల్ సెక్రటరీగా సయ్యద్ ఇమామ్ భాష, జాయింట్ సెక్రటరీగా షేక్ ఆరిఫ్, ట్రెజరర్‌గా షేక్ సగిర్ అహ్మద్ ఎంపికయ్యారు.అడ్వైజర్లుగా షేక్ మొహమ్మద్ నాసిర్, షేక్ అల్లా బకాష్, ఎల్లాల అబుబకర్ సిద్దిక్ వ్యవహరించనున్నారు. ఈసీ మెంబర్లుగా షేక్ గౌస్ లాజం, షేక్ అబ్బాస్, షేక్ నాయక్, షేక్ ఇంతియాజుద్దీన్, షేక్ మొహమ్మద్ హుస్సేన్ కొనసాగనున్నారు.సంస్థ ఆధ్వర్యంలో ఖాజీపేట ప్రాంతంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. సమాజ సేవ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో సంస్థను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.సంప్రదించాల్సిన నంబర్: 9000879589

# పేకాటరాయుళ్ల గుట్టురట్టు చేసిన పోలీసులు

- 24 మంది జూదరుల అరెస్ట్ : రూ.5.03 లక్షలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ బుచ్చిరాజు

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా,పుంగనూరు నియోజకవర్గం పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండలో 24 మంది జూదరులను పోలీసులు అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి రూ.5.03 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.చౌడేపల్లె పోలీస్ స్టేషనులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మదనపల్లె డీఎస్పీ బుచ్చిరాజు మీడియాకు వివరాలను వెల్లడించారు.బోయకొండ భవానీనగర్ నందు నిర్వహిస్తున్న జూదస్థావరంపై రహస్య సమాచారం మేరకు పుంగనూరు రూరల్ ఎస్.ఐ చిన్నరెడ్డెప్ప తన సిబ్బందితో దాడి చేశారు.సత్యసాయి,అనంతపురం,కడప జిల్లాలకు చెందిన ఆదినారాయణ,పాలెం హరీష్,సాకే జయచంద్ర,షేక్ సమీవుల్లా,కొమ్మిగాని భాస్కర్, రామాంజనేయులు, వీరనారప్ప,మల్లెపూల సురేష్, సురేంద్రరెడ్డి, గంగరాజు,సురేష్ మస్తాన్, నాగరాజరెడ్డి,రవిసాంబశివుడు,రాము,వెంకటనారాయణరెడ్డి,శివయ్య,ముస్కిన్,కాటం సత్యప్ప,గుజ్జల నడిపి పెద్దన్న,శ్రీకాంత్,గంగాదేవి,రమీజాలను అరెస్టు చేశారు.వారి నుంచి రూ.5.03 లక్షల నగదు,3 కార్లు,18 సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.బోయకొండలో గతంలోనూ జూదం ఆడుతుండగా రూ.13 లక్షలు సీజ్ చేసిన సంగతి విధితమే.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ కేశవ రాజు,చంద్రరాజు,కానిస్టేబుల్ మూర్తినాయక్,హోంగార్డు మునిరాజ,జయశంకర్,శ్రీనివాసులు,చలపతి,ఉమెన్ హోంగార్డు ధనలక్ష్మి పాల్గొన్నారు.



# అమరలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు

సిద్ధవటం (ప్రజా సీమ)

శ్రీ మంగళ గౌరీ సమేత అమర లింగేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు జరిగాయి మండలంలోని, మాధవరం 1 గ్రామంలో వెలిసిన శ్రీ మంగళ గౌరీ సమేత శ్రీ అమరలింగేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం మూల విరాట్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు ప్రసాదాలు సమకూర్చారు ఈ సందర్భంగా ఆలయ పూజారి సాంబయ్య మాట్లాడుతూ సకాలంలో వరుణ దేవుని అనుగ్రహంతో వర్షాలు పడి రైతుల పంటలు అధిక దిగుబడి పొందాలని శ్రావణమాస సోమవారం శ్రీ మంగళ గౌరీ, సమేత అమరలింగేశ్వరునికి పూజలు నిర్వహించామని తెలిపారు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు సమకూర్చారని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు





# సమ సమాజ నిర్మాణానికి పాత్రికేయులు కృషి చేయాలి







- సమాజంలో జరిగే వాస్తవాలను ప్రజలకు వివరించాలి
- జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం

మదనపల్లె (ప్రజా సీమ) :

మంచి సమాజ నిర్మాణానికి పాత్రికేయులు కృషి చేయాలని,సమాజంలో జరిగే వాస్తవాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా సూచించారు.సోమవారం నూతనంగా ప్రారంభమైన మదనపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయానికి ఆయన విచ్చేయగా పాత్రికేయులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన జిల్లా కేంద్రంలో మదనపల్లి ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం హర్షణీయమని, పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. మదనపల్లి ప్రెస్ క్లబ్ చిహ్నం ఈ ప్రాంత చరిత్రకి అద్దం పట్టేలా ఉందని ప్రశంసించారు. వ్యవస్థలో జరిగే లోటుపాట్లను గుర్తించాలని, ముఖ్యంగా రెవెన్యూ వ్యవస్థలో తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని వివరించారు.ఇటీవల ఒక రైతు తన పొలంలో విద్యుత్ సర్వీస్ ఏర్పాటు కోసం తనను సంప్రదించారని,అతని పొలంలో సర్వీస్ ఏర్పాటు చేసుకోవడానికి ఎవరి సిఫారసు అవసరం లేదని తెలిపారు.ఇదే సమయంలో అమెరికా దేశంలో అవలంభిస్తున్న విధానాలని ఆయన వివరించారు.అక్కడ రెవెన్యూ వ్యవస్థ చాలా పకడ్బందీగా నిర్వహిస్తున్నారని, అటువంటి వ్యవస్థను ఇక్కడ ప్రవేశపెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.వ్యవస్థలలో లోపాలను సరిదిద్దడం ఎమ్మెల్యేగా తన కర్తవ్యమని వెల్లడించారు.అదేవిధంగా పాత్రికేయల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.వారి న్యాయపరమైన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబుల దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం మదనపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముసలికుంట నాగయ్య, రామిశెట్టి కృష్ణ (కమలామద్రి), నవీన్ చౌదరి,యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,మస్తాన్ వలి,దుబ్బిగాళ్ల భాస్కర్, బోనాసి జాన్ బాబు మరియు పాత్రికేయులు పాల్గొన్నారు.

# బౌద్ధ విహారాల చదువులే సమాజానికి అత్యవసరం

- అంతర్జాతీయ సదస్సులో డా.బాలగొండ గంగాధర్

వేంపల్లె ప్రజాసీమ:




బౌద్ధ విహారాల్లో బోధించిన ఆధ్యాత్మిక సాధన, ధర్మబోధన, శాంతి, అహింస, కరుణ, ముదిత, ఉపేక్ష వంటి బౌద్ధ విలువలు ప్రస్తుత సమాజానికి అత్యంత అవసరమని చరిత్ర అధ్యాపకుడైన డా.బాలగొండ గంగాధర్ అంతర్జాతీయ సదస్సులో విశ్లేషించారు. శ్రీలంక దేశంలోని అనురాధపురంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఆయా అంశాలపై పత్ర సమర్పణ చేశారు. భారతదేశంలో ప్రారోభించబడిన బౌద్ధమతం బిక్షువులు, అశోకుడి కుమారుడు మహేంద్ర, కుమార్తె సంఘమిత్ర వంటి వారు వ్యాప్తి చేశారన్నారు. కడప జిల్లా నందలూరు సమీపంలోని అడపూర్ దగ్గర ఉన్న బౌద్ధ మఠాలపై అవగాహన కల్పించారు. అప్పటి బౌద్ధ మఠాల ద్వారా విద్యార్థుల్లో నైతికత, సత్ప్రవర్తన వంటి సద్గుణాలు ప్రస్తుతం కనుమరుగైనట్లు తెలిపారు. ఈ సదస్సులో వివిధ దేశాల నుంచి 600 మంది బౌద్ధ బిక్షువులతో పాటు చరిత్ర, ఇతరత్రా విభాగాలకు చెందిన ఆచార్యులు పాల్గొన్నారు. ఈ అంతర్జాతీయ సదస్సులో తమ కళాశాలకు చెందిన చరిత్ర అధ్యాపకుడు డా.బాలగొండ గంగాధర్ పత్ర సమర్పణ చేయడం హర్షణీయమని కడప ప్రభుత్వ కోటిరెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డా.సుగవాసి స్మిత, తదితర అధ్యాపక బృందం అభినందించారు.

# ఏలూరులో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర కమిటీ ఎన్నికలు

- మదనపల్లె కార్యవర్గం నుండి తరలివెళ్లిన ముఖ్యనేతలు

మదనపల్లె (ప్రజా సీమ) :



ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి ఎన్నికలు ఏలూరులో ప్రశాంతంగా జరిగాయి.ఇందులో రాష్ట్ర అధ్యక్షులుగా శాస్త్రి,రాష్ట్ర సెక్రెటరీ జనరల్ గా రాజు,రాష్ట్ర కోశాధికారిగా సత్యనారాయణలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.ఈ రాష్ట్రస్థాయి ఎన్నికలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ఆఫీస్ బేరర్స్ హాజరయ్యారు.రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా గురు రాజారావు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు.అదేవిధంగా అన్నమయ్య జిల్లా నుండి శంకర్,తిరుపతి జిల్లా నుండి శంకర్,గోపాల్ రాష్ట్ర సెక్రెటరీలుగా ,జయరాం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కాబడ్డారు .శ్రీకాకుళం జిల్లా నుండి ప్రకాష్,రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కాబడ్డారు.ఈ ఎన్నికల్లో అన్నమయ్య జిల్లా నుండి రాష్ట్రస్థాయిలో కమిటీ ఎన్నికలకు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాచపల్లి రాజగోపాల్ రెడ్డి,జిల్లా జనరల్ సెక్రెటరీ శంకర్,మదనపల్లె యూనిట్ అధ్యక్షులు బివి రమణ,మదనపల్లె యూనిట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎన్ మునిగోపాలకృష్ణ, ట్రెజరర్ పిసి తిమ్మయ్య, గౌరవాధ్యక్షులు రెడ్డప్ప,అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు,కేశవ రెడ్డి,మురళి, సురేంద్ర,ఆఫీస్ బేరర్స్ హాజరయ్యారు.రాష్ట్ర కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ఏకగ్రీవంగా ముగిశాయి.రాష్ట్ర కమిటీకి ఎన్నికైన నూతన సభ్యులకు అన్నమయ్య జిల్లా మరియు మదనపల్లె యూనిట్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.ఏకగ్రీవంగా ఎన్నికలను పూర్తిచేసిన అధికారులకు ధన్యవాదములు తెలియజేశారు.

# బి.కొత్తకోటలో ఆగష్ట 29న మెగా జాబ్ మేళా

- పోస్టర్స్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్
- నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచన

మదనపల్లె (ప్రజా సీమ) :




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ),నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఆగష్ట 29న బి.కొత్తకోటలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తెలిపారు.సోమవారం జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పీజీఆర్ఎస్ హాల్‌లో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి,జిల్లా ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి అధికారి,జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి (ఏపీఎస్–ఎస్‌డీసీ) తదితరులు పాల్గొన్నారు.జాబ్ మేళాలో ఐసీఐసీఐ బ్యాంక్ (ఎన్ఐఐటీ),వాల్ట్‌స్పియర్ ఏఐ టెక్నాలజీస్,ఎల్ఎంఎస్ కార్పొరేట్ సర్వీసెస్,ఇంటర్నేషనల్ ఇన్నోవేషన్,అమర రాజా,ఎస్ఎస్‌కేజీ బిజినెస్ సర్వీసెస్,యంగ్ ఇండియా,ముత్తూట్ ఫైనాన్స్,టిటీజీ హెచ్‌ఆర్,టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్,అపోలో ఫార్మసీ,శబరి మ్యాన్‌పవర్ తదితర 12 సంస్థలు పాల్గొననున్నాయి.వివిధ సంస్థల్లో రిలేషన్‌షిప్ మేనేజర్,బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్,అసెంబ్లింగ్ ఆపరేటర్,క్వాలిటీ,బ్రాంచ్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్,మెషిన్ ఆపరేటర్,డేటా ఎంట్రీ,ప్రొడక్షన్,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్,జూనియర్ రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్,ఇన్సూరెన్స్ అడ్వైజర్,టెలీకాలర్,ఫార్మసీ ట్రైనీ,ఫార్మసిస్ట్,ప్రొడక్షన్ ట్రైనీ,సర్వీస్ ట్రైనీ తదితర ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.ఈ జాబ్ మేళాలో సుమారు 700 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని అధికారులు తెలిపారు.10వ తరగతి,ఇంటర్మీడియట్,ఐటీఐ,డిప్లొమా,డిగ్రీ,బీటెక్,ఎంబీఏ,బీఫార్మసీ తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు వారి అర్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు.ఉద్యోగ ప్రదేశాలు అన్నమయ్య జిల్లా,పుంగనూరు,మదనపల్లె,గుర్రంకొండ,చిత్తూరు,బెంగళూరు,హోసూరు,తెలంగాణ తదితర ప్రాంతాల్లో ఉంటాయి.ఉద్యోగం,విద్యార్హతలను బట్టి నెలకు రూ.12 వేల నుంచి రూ.35 వేల వరకు,కొన్ని ఉద్యోగాల్లో సంవత్సరానికి రూ.3.12 లక్షల వరకు వేతనం లభించనుంది.వయోపరిమితి సంస్థ,ఉద్యోగాన్ని బట్టి 18 నుంచి 50 సంవత్సరాల వరకు ఉంటుంది.అర్హత కలిగిన యువతీ యువకులు తమ విద్యార్హతల ధ్రువపత్రాలు,బయోడేటా/రెజ్యూమ్‌తోపాటు అవసరమైన ఇతర పత్రాలను తీసుకొని ఆగస్టు 29న బి.కొత్తకోట ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగే జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కోరారు.

ప్రజాసీమ

# ఘనంగా ఆసార్-ఎ-షరీఫ్ ఊరుసు మహోత్సవాలు





**సిద్దవటం (ప్రజా సీమ)**

మండలకేంద్రమైన సిద్దవటం ఫత్తుమియా మస్జీద్ నందు ఆసార్-ఎ-షరీఫ్ ఊరుసు మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఊరుసు మహోత్సవంలో భాగంగా సయ్యద్ పీర్ బాషా ఖాద్రి సోమవారం రాత్రి మహమ్మద్ ప్రవక్త వస్తు విశేషాలను భక్తుల ఎదుట ప్రదర్శించారు. హజరత్ సలల్లాహు అలైహి వసల్లం వారి మొయే ముబారక్, తాజ్ ముబారక్, గల్ఫ్ ముబారక్, కమలి ముబారక్, జుబ్బా ముబారక్, మరియు రుమాల్ ముబారక్, సుజని ముబారక్ లను ప్రదర్శించారు. అలాగే హజరత్ సయ్యద్ అమీరుల్ మోమినీన్ అలి ఇబ్నె అబి తాలిబ్ (రజి. అ.) వారి తాజ్ ముబారక్ జుబ్బా ముబారక్, దస్తార్ ముబారక్ లను ప్రదర్శించారు. హజరత్ సయ్యదనా బీబి ఫాతిమా (రజి. అ.) వారి చాదర్-ఎ-ముబారక్ ను, హజరత్ సయ్యద్ ఇమామ్ హుస్సేన్ (రజి. అ.) వారి స్వహస్తముతో వ్రాసిన లేఖ ముబారక్ హజరత్ సయ్యద్ మహబూబ్ ఎ- సుబహాని (ఖుద్సల్లాహు సిర్రహుల్ అజీజ్) వారి తాజ్ ముబారక్, జుబ్బా ముబారక్, శైలి ముబారక్, దస్తార్ ముబారక్, పంఖా ముబారక్, మొయే ముబారక్ లను భక్తుల ఎదుట ప్రదర్శించగా భక్తులు తాము మహమ్మద్ ప్రవక్త వస్తు విశేషాలను తిలకించడం అదృష్టంగా భావించారు. ఈ కార్యక్రమంలో ముత్తవలి సయ్యద్ నజ్రే ఆలం ఖాద్రి, సయ్యద్ అజీజ్ ఖాద్రి పాల్గొన్నారు. ఊరుసు మహోత్సవానికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిద్దవటం ఎస్సై హారిక, నందలూరు ఎస్సై మల్లికార్జున రెడ్డి, మన్నూరు ఎస్సై హుస్సేన్, సర్కిల్ పరిధిలోని పలువురు ఏఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుళ్లు, దాదాపు 30 మంది పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయండి

### - వైసిపి కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఆదేశాలు

**వేంపల్లె ప్రజాసీమ:**

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైసిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. ఆ మేరకు సోమవారం కడపలోని ఆ పార్టీ కార్యాలయంలో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేంపల్లెకు చెందిన ఆ పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా పాల్గొన్నారు. పార్టీ దిశా నిర్దేశాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి తదితర విభాగాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## ఆనంద రెడ్డి చొరవతో యల్లం గుడిబండలో

# మోటారు సమస్యకు పరిష్కారం

### మండల నిధులతో కొత్త మోటారు ఏర్పాటు...

### పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం తక్షణ స్పందన..

**కలకడ(ప్రజా సీమ)**

కలకడ మండలంలోని కోటగుడిబండ గ్రామ పంచాయతీ పరిధిలోని యల్లం గుడిబండలో మోటారు రిపేర్ ఉండడంతో గ్రామంలోని ప్రజలకు నీటి సమస్య తలెత్తింది విషయం త తెలుసుకున్న సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద రెడ్డి వెంటనే స్పందించారు. గ్రామస్తుల ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ చూపారు.ఆనంద రెడ్డి చొరవతో పాటు పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం వెంటనే స్పందించి అధికారులతో సమన్వయం చేయడంతో మండల నిధులతో కొత్త మోటారు ఏర్పాటు చేశారు.దీంతో యల్లం గుడిబండలో నీటి అవసరాలకు ఎదురవుతున్న ఇబ్బందులు తొలగిపోయాయి.ప్రజల సమస్యను గుర్తించి వెంటనే స్పందించి కొత్త మోటారు ఏర్పాటు చేయించడంలో చొరవ చూపిన ఆనంద రెడ్డికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు. అలాగే సమస్యపై తక్షణమే స్పందించిన పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యానికి కృతజ్ఞతలు తెలిపారు.



# చేనేతరంగ అభివృద్ధికై ఐకమత్యంతో ముందుకు సాగుదాం

### - 3వ వార్డు చేనేత నాయకులు పురం సహదేవ పిలుపు

**మదనపల్లె (ప్రజా సీమ)**

: చేనేత రంగం,నేతన్నలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ఐకమత్యంతో ముందుకు సాగుదామని మదనపల్లి మున్సిపాలిటీ 3వ వార్డు (రామారావు కాలనీ)కి చెందిన చేనేత నాయకులు పురం సహదేవ పిలుపునిచ్చారు.ఆదివారం సాయంత్రం చేనేత సంఘాల నాయకులు,చేనేత కార్మికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఇందులో భాగంగా చేనేత కార్మికుల కోసం అమలవుతున్న సంక్షేమ పథకాలు,సిల్క్ రాయితీ,ముడి సరుకు ధరలు,రేషన్ ధరలు,నేతన్న సేవలో పథకం వంటి విషయాలపై చర్చించారు.ఈ సందర్భంగా పురం సహదేవ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగం తర్వాత చేనేత రంగంపై ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తున్నారన్నారు.అయితే చేనేత రంగం ప్రస్తుతం గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుందన్నారు.ముడిసరుకు ధరలు అమాంతం పెరిగిపోవడం,పట్టు చీరలకు డిమాండ్ లేకపోవడంతో అటు యజమానులు,ఇటు కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల అమలైన నేతన్న సేవలో పథకం ద్వారా అర్హుల కంటే అనర్హులకే ఎక్కువ లబ్ధి చేకూరిందన్నారు.రెండో విడతలోనైనా అర్హులైన చేనేత కార్మికులకు నేతన్న సేవలో పథకం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.చేనేతరంగ అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.చేనేత జౌళి శాఖ అధికారులు అర్హులైన చేనేత కార్మికులకు సబ్సిడీ రుణాలు,సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం నాయకులకు,చేనేత కార్మికులకు ఆయన విందు భోజనం ఏర్పాటు చేశారు.తరిగొండ శేఖర్,శంకర్ రెడ్డి,సాయిరాం వీధి వెంకట నాగులు,నారాయణ స్వామి,విక్రమ్,ఆదిమూర్తి,రత్నాకర్,పుల్లయ్య,సి.వెంకటా చలపతి,చెట్లోళ్లపల్లి వెంకట్రమణ,లక్ష్మయ్య,రమణ,మున్నెప్ప కాలనీ రవీంద్ర నాథ్,విశ్వనాథ్,పూర్ణ,నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గెస్ట్ లెక్చరర్ దరఖాస్తుకు ఆహ్వానం

### - ప్రిన్సిపాల్ డా.ఉషశ్రీ

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సబ్జక్ట్ కి సంబంధించి గెస్ట్ లెక్చరర్ పోస్టుకు ప్రిన్సిపాల్ డా.ఉషశ్రీ దరఖాస్తు ఆహ్వానం పలికారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటాతో ఈనెల 25,26 తేదిల్లో సమర్పించాలని కోరారు. అలాగే ఈనెల 27న కళాశాలలో ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంఏ పొలిటికల్ సైన్స్ లో 55 శాతం ఉత్తీర్ణత, నెట్, సెట్, పిహెచ్ డీ అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇంటర్వ్యూకి తమ ఒరిజినల్ సర్టిఫికెట్ లు కలిగి ఉండాలని సూచించారు. మరిన్ని వివరాలకు ప్రిన్సిపాల్ కార్యాలయాన్ని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.



# సమాజ హితం కోసం జర్నలిజం నిర్విరామ కృషి

### - ఎమ్మెల్యే సహకారంతో పాత్రికేయ సమస్యల పరిష్కారానికి కృషి- సీనియర్ పాత్రికేయులు నక్కింటి మోహన్ స్పష్టం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

సమాజ హితమే జర్నలిజానికి సరైన నిర్వచనమని సీనియర్ జర్నలిస్ట్,మహాన్యూస్ పాత్రికేయుడు నక్కింటి మోహన్ పేర్కొన్నారు.సోమవారం పట్టణంలో నూతనంగా ప్రారంభమైన మదనపల్లి ప్రెస్ క్లబ్ ని ఎమ్మెల్యే షాజహాన్ బాషాతోపాటు ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా నక్కంటి మోహన్ మాట్లాడుతూ సమాజంలో నిస్వార్థమైన సేవలు అందించడంలో పాత్రికేయులు ముందు వరుసలో ఉంటారన్నారు.వాస్తవాలను వార్తల రూపంలో ప్రచురిస్తూ ప్రజాహితం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు.పాత్రికేయ వృత్తి కత్తి మీద సాము లాంటిదన్నారు.మదనపల్లి పాత్రికేయుల సమస్యలను ఎమ్మెల్యే షాజహాన్ బాషా దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని హామీఇచ్చారు.ఎమ్మెల్యే సైతం పాత్రికేయుల సమస్యల పట్ల సానుకూలంగా ఉన్నారన్నారు.అనంతరం నక్కింటి మోహన్ ని మదనపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు శాలువాతో ఘనంగా సన్మానించారు.



# హత్యాయత్నం కేసులో ముద్దాయికి 14 రోజుల రిమాండ్

**చిట్వేలి ప్రజాసీమ**

తిరుపతి జిల్లా, చిట్వేల్ మండలం, కేఎస్ అగ్రహారం, గ్రామానికి చెందిన మోసాటి మల్లేశ్వర,కు తన రెండో భార్యతో తన తండ్రి మొదటి భార్య కుమారుడైన శివయ్య, అక్రమ సంబంధం కలిగి ఉన్నాడనే అనుమానం ఏర్పడింది.ఈ నేపథ్యంలో 19.08.2026 తేదీన మధ్యాహ్నం 2:45 గంటలకు, మల్లేశ్వర, మరియు శివయ్యలు ,పొలానికి ఎరువు చల్లేందుకు వెళ్తుండగా, శివయ్య, ఎరువు మూట ఎత్తుకొని ముందుగా వెళ్తున్న సమయంలో, మల్లేశ్వర, వెనుక నుంచి కొడవలితో శివయ్య, మెడపై పలుమార్లు దాడి చేసి తీవ్ర రక్తగాయాలు కలిగించాడు.ఈ ఘటన అనంతరం మల్లేశ్వర, పరారీలో ఉన్నాడు. రేణిగుంట ఎస్ డి పి ఓ, ఆధ్వర్యంలో కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు, సూచలన మేరకు, చిట్వేల్, ఎస్ఐ ఎస్. వినోద్ కుమార్ , ముద్దాయి మల్లేశ్వర,ను 24.08.2026 తేదీన అరెస్టు చేసి, న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. అనంతరం ముద్దాయిని జైలుకు తరలించారు.




# ప్రభుత్వం,ప్రజలకు మధ్య వారధులు పాత్రికేయులు

### - మదనపల్లి ప్రెస్ క్లబ్ దినదినాభివృద్ధి సాధించాలి

### - తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత ఆర్.జె వెంకటేష్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధులుగా పాత్రికేయులు పనిచేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఆర్.జె వెంకటేష్ సూచించారు.అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం,మార్వారి వీధి,శీనా టీ స్టాల్ ఎదురుగా మదనపల్లి ప్రెస్ క్లబ్ ప్రారంభమైన సంగతి విధితమే.ఈ నేపథ్యంలో సోమవారం ఆయన ప్రెస్ క్లబ్ కార్యాలయానికి విచ్చేసి పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ సమాజంలో జరిగే పరిణామాలను ప్రజలకు సకాలంలో చేరవేస్తూ,ప్రజా సమస్యలను తమ కలంతో పరిష్కారానికి చొరవ చూపుతూ సమాజంలో పాత్రికేయులు నాలుగో స్తంభంగా ప్రసిద్ధిగాంచారన్నారు.కుటుంబ శ్రేయస్సును పక్కనపెట్టి సమాజ శ్రేయస్సుకై అహర్నిశలు శ్రమిస్తున్న పాత్రికేయులు కృషిని ఆయన కొనియాడారు.పాత్రికేయులతో తనది విడదీయరాని అనుబంధమని,తన రాజకీయ ఎదుగుదలకు వారి సహకారం అమూల్యమైనదని ప్రశంసించారు.పాత్రికేయులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని,మదనపల్లి ప్రెస్ క్లబ్ దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఇందులో భాగంగా ఆర్.జె వెంకటేష్ పాత్రికేయులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ పాల్గొన్నారు.




# జాతీయస్థాయి రాకెట్‌బాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక

**కరీంనగర్ ఆగస్టు 24(ప్రజా క్రాంతి)**

క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలను పెంపొం దిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థా పకులు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ క్యాంపస్‌లో జాతీయస్థాయి రాకెట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు నిర్వ హించిన అభినందన సభలో ఆయన మాట్లా డారు. అంతర్ జిల్లాస్థాయి రాకెట్‌బాల్ పోటీల్లో అల్ఫోర్స్ విద్యార్థులు ఎం. జస్వంత్ రానా, వి. హర్షవర్ధన్ అండర్-14 విభా గంలో ప్రతిభ కనబరిచి తమిళనాడులో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. విజేతలను డాక్టర్ నరేందర్ రెడ్డి అభినందించి, జాతీయస్థాయిలోనూ ప్రతిభ చాటి తెలంగాణకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వరాల దేవుడు ఆదివారా స్వామి.

**(ప్రజా క్రాంతి)**

వరాల దేవుడు ఆదివారహ స్వామి అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. శ్రీధర్ బాబును ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ ఆలయ ఈవో కొసన్న కాంతారెడ్డి, ఆలయ అర్చకులు కలకుంట్ల వరప్రసాద్ను పూర్ణ కుంభాభిషేకంతో శ్రీధర్ బాబును ఆహ్వానించారు. అనర్వామి అలు రోడ్డు అసంపూర్తిగా ఉందని తమ దృష్టికితేగా వెంటనే 90 లక్షల వ్యయంతో రోడ్డు పనులు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆలయాభివృద్ధిలో భాగస్వామి అవుతానని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం మరింత సౌకర్యాలు కలిగేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వర్,నాయకులు రెబల్ రాజు, కోలేటి మారుతి, పిల్లి శేఖర్, బొల్లెపల్లి శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట సాయి నగర్‌లో ఘనంగా 'ఇంటింటికి తెలుగుదేశం'

**రాజంపేట (ప్రజా సీమ):**

రాజంపేట మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్‌లో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, ప్రజలకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ తిరుగుతూ వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్ల ప్రజలకు చేకూరుతున్న లబ్ధిని మరియు భవిష్యత్తు కార్యాచరణను పార్టీ శ్రేణులు వివరించాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీ సుధాకర్, క్లస్టర్ ఇంచార్జ్ షేక్ కరీం, మాజీ టౌన్ ప్రెసిడెంట్ సంజీవరావు, కౌన్సిలర్ మిగిలి చంద్రమౌళి, రాజమండ్రి, యూనిట్ ఇంచార్జి కళ్యాణ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజంపేట సాయి నగర్‌లో ఘనంగా 'ఇంటింటికి తెలుగుదేశం'

**రాజంపేట (ప్రజా సీమ):**

రాజంపేట మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్‌లో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, ప్రజలకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ తిరుగుతూ వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్ల ప్రజలకు చేకూరుతున్న లబ్ధిని మరియు భవిష్యత్తు కార్యాచరణను పార్టీ శ్రేణులు వివరించాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీ సుధాకర్, క్లస్టర్ ఇంచార్జ్ షేక్ కరీం, మాజీ టౌన్ ప్రెసిడెంట్ సంజీవరావు, కౌన్సిలర్ మిగిలి చంద్రమౌళి, రాజమండ్రి, యూనిట్ ఇంచార్జి కళ్యాణ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా ఉండాలి

### - నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

**వేంపల్లె ప్రజాసీమ:**

ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా దుకాణాల ముందు వాహనాలు, ఇతరత్రా తోప్పుడు బండ్లు నిల్వ ఉంచరాదాని, రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపడం వల్ల ట్రాఫిక్ కి తీవ్ర అంతరాయం కలుగుతుందని వేంపల్లె సీఐ టి.నరసింహులు వెల్లడించారు. సోమవారం పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. పాదాచారులు, వాహనదారులకు ఇబ్బందులు కలిగించకూడదని, తమకు నిర్దేశించిన మేరకే వ్యాపార సముదాయాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిబంధనలు పాటించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రతి ఒక్కరి బాధ్యత వహించాలని విజ్ఞప్తి చేశారు.




## బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం

### - అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యమని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం చేశారు.జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు.మొత్తం వచ్చిన 85 ఫిర్యాదుల్లో భూ వివాదాలు 33,డబ్బు లావాదేవీలు 19,ఇతర సమస్యలు 13,కుటుంబ సమస్యలు 10,మోసం 6,ఎఫ్.ఐ.ఆర్ సంబంధిత 2,న్యూసెన్స్ 1 మరియు మిస్సింగ్ 1 ఉన్నాయి.భూకబ్జాలు,వడ్డీ వేధింపులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.బాధితులకు సత్వర న్యాయం అందించాలని,సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యాన్ని ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.ఈ ఫిర్యాదులపై విచారణను వేగంగా పూర్తిచేసి,సంబంధిత నివేదికలను వెంటనే జిల్లా ప్రధాన కార్యాలయానికి పంపాలని ఎస్పీ స్పష్టం చేశారు.




# నాటి బౌద్ధ విహారాల చదువులే నేటి సమాజానికి అత్యవసరం

### -అంతర్జాతీయ సదస్సులో డాక్టర్ బాలకొండ గంగాధర్

**కడప ఆగస్టు 24 (ప్రజా సీమ):**

బౌద్ధ విహారాలలో బోధించిన ఆధ్యాత్మిక సాధన ,ధర్మ బోధన, శాంతి ,అహింస, కరుణ , ముదిత, ఉపేక్ష లాంటి బౌద్ధ విలువలు నేటి సమాజానికి అత్యంత ఆవశ్యకమని చరిత్ర అధ్యాపకులు డాక్టర్ బాలకొండ గంగాధర్ తెలియజేశాడు. ఆగస్టు 20 -21 తేదీలలో శ్రీలంకలోని బిక్షు విశ్వవిద్యాలయం, చైనాలోని ప్రఖ్యాత పూదాన్ విశ్వవిద్యాలయం సహకారంతో, శ్రీలంక లోని అనురాధపుర లో నిర్వహించిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయం లో భిన్నత్వంలో ఏకత్వం బౌద్ధతత్వం మరియు ప్రాచీన మానవతావాదం పై అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఇందులో "దక్షిణ భారతదేశం మరియు శ్రీలంక బౌద్ధమత విద్యా వ్యవస్థ గతము నుండి వర్తమాన దృక్పథంతో ఒక చారిత్రాత్మక అధ్యయనం." పై గంగాధర్ పత్ర సమర్పణ చేశాడు. ఆ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో ప్రారంభించబడిన బౌద్ధమతం భిక్షువులు ముఖ్యంగా అశోకుని కుమారుడు మహేంద్ర, కుమార్తె సంఘమిత్ర లాంటివారు వ్యాప్తి చేశారని తన ప్రసంగంలో తెలియజేశాడు. ఈ సందర్భంగా కడప జిల్లా రాజంపేట నందలూరు చెయ్యేరు నది సమీపంలోని అడపూర్ దగ్గర ఉన్న బౌద్ధ మఠాలను బౌద్ధ ఆరామాలను గురించి కూడా తెలియచేయడం జరిగిందనీ పేర్కొన్నాడు .నాడు బౌద్ధ మఠాల ద్వారాల విద్యార్థుల్లో నైతికత ,సత్ప్రవర్తన లాంటి సద్గుణాలు నేటి వ్యవస్థలో కనుమరుగయ్యాయని ,కావున నేడు వాటి ఆవశ్యకతను విద్యార్థులకు తెలియచేయాల్సిన అవసరం ఉంది యని అభిప్రాయపడ్డాడు. ఈ కార్యక్రమానికి బిక్షు విశ్వ విద్యాలయ ఉప కులపతి ఆచార్యులు కానెత్తగోడ సద్వారతన అనుమయక థెర్ ముఖ్య అతిథిగా పాల్గొనగా పూతనిస్వవిద్యాలయం ఆచార్యులు ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వివిధ



దేశాల నుంచి దాదాపు 600 మంది బౌద్ధ భిక్షువులతో పాటు ,చరిత్ర మరియు ఇతర భాగాలకు చెందిన ఆచార్యులు పాల్గొన్నారు. అంతర్జాతీయ సదస్సులో తమ కళాశాల అధ్యాపకుడు పత్ర సమర్పణ చేయడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డా:సుగవాసి స్మిత మరియు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# మిట్స్ వర్శిటీని సందర్శించిన అమెరికా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు



### - సాంకేతిక నైపుణ్యాలతోపాటు ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందించుకోవాలి

### - ప్రొఫెసర్లు డాక్టర్ ఫరీద్ ఫరాహ్మాంద్,శివకుమార్ మాతపతి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీని సోమవారం అమెరికాకు చెందిన ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు సందర్శించారు.అమెరికాలోని సోనోమా స్టేట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఫరీద్ ఫరాహ్మాంద్ ,యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా,శాన్ డియాగో ఎక్స్‌టెన్షన్ ప్రొఫెసర్ శివకుమార్ మాతపతి మిట్స్‌ను సందర్శించి యూనివర్సిటీలోని విద్యా,పరిశోధన సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు యూనివర్సిటీలోని అత్యాధునిక ప్రయోగశాలలు, మౌలిక సదుపాయాలు ,లైబ్రరీ,సాంకేతిక పరికరాలు,డిజిటల్ వ్యవస్థలు,విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక వనరులను పరిశీలించి మిట్స్ ఫౌండర్ మరియు ఛాన్సలర్ డాక్టర్ యెన్ విజయ భాస్కర్ చౌదరిని అభినందించారు .అనంతరం విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఇంటరాక్షన్ సెషన్లో ప్రొఫెసర్ డాక్టర్ ఫరీద్ ఫరాహ్మాంద్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం అత్యంత వేగంగా మారుతున్న నేపథ్యంలో విద్యార్థులు కొత్త టెక్నాలజీలను నిరంతరం నేర్చుకోవడంతోపాటు ప్రాక్టికల్ నాలెడ్జ్,సమస్య పరిష్కార నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించు కోవాలని సూచించారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిలో సెంటర్స్ ఆఫ్



ఎక్సలెన్స్ (కో ఈఎస్) కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ముఖ్యంగా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఒటి),మెషిన్ లెర్నింగ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,అప్లైడ్ రీసెర్చ్ వంటి ఆధునిక రంగాల్లో ప్రాజెక్టులు,పరిశోధనలు చేపట్టేందుకు సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఉత్తమ వేదికలుగా ఉపయోగ పడతాయని పేర్కొన్నారు.విద్యార్థులు యూనివర్సిటీ అందిస్తున్న ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ సాంకేతిక సామర్థ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు.అనంతరం ప్రొఫెసర్ శివకుమార్ మాతపతి మాట్లాడుతూ కొత్త టెక్నాలజీలు ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రాథమిక అంశాలపై బలమైన పట్టు అత్యంత ముఖ్యమన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ పెరుగుతున్న ఉద్యోగ మార్కెట్‌లో సాంకేతిక పరిజ్ఞానంతోపాటు కమ్యూనికేషన్, టీమ్‌వర్క్,సమస్య పరిష్కారం,నాయకత్వ లక్షణాలు వంటి నైపుణ్యాలు కూడా ఎంతో అవసరమని తెలిపారు.పరిశ్రమల అవసరాలను అర్థం చేసుకొని విద్యార్థులు తమను తాము ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా తీర్చిదిద్దు కోవాలని సూచించారు.ల్యాబ్‌లు,ప్రాజెక్టులు,ఇన్నోవేషన్ కార్యక్రమాలు,పరిశోధన మరియు ఇతర ప్రాక్టికల్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా సాంకేతిక నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులతో కలిసి పనిచేయడం ద్వారా విద్యార్థులు తమ జ్ఞానం,ఆత్మవిశ్వాసం మరియు వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించు కోవచ్చని పేర్కొన్నారు.అలాగే అంతర్జాతీయ సహకారాలు,పరిశోధన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీసీఎస్ మాజీ కన్సల్టెంట్ డాక్టర్ శ్రీశైల్ అంగడి,మిట్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి.జి.రవికుమార్,అసోసియేట్ డైరెక్టర్-ఇంటర్నేషనల్ రిలేషన్స్ యూ.విజయలక్ష్మి, వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొమరగిరి గ్రామంలో జనసేన ఇంచార్జ్ రావు అక్షయ్ పర్యటన:

### అభివృద్ధి పనుల పరిశీలన, ప్రజా సమస్యలపై హామీ

**పిఠాపురం (ప్రజా సీమ )**

కొమరగిరి గ్రామ జనసేన నాయకుల ఆహ్వానం మేరకు కొత్తపల్లి మండల జనసేన పార్టీ ఇంచార్జ్ రావు అక్షయ్ సోమవారం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల నాణ్యతపై అధికారులకు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.అనంతరం గ్రామంలోని మహిళలతో రావు అక్షయ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారి స్థానిక సమస్యలను, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మహిళల సమస్యలన్నింటినీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి, వాటి శాశ్వత పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.పాఠశాల, ఆరోగ్య కేంద్రాల తనిఖీ:పర్యటనలో భాగంగా కొమరగిరి హైస్కూల్‌ను సందర్శించి విద్యార్థుల చదువురు, మధ్యాహ్న భోజన నాణ్యత, పాఠశాలలోని మౌలిక సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులు అందేలా చూస్తామన్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యతను పరిశీలించారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య



సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం తరపున గట్టిగా కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన ఇంచార్జ్ రాసంశెట్టి లోవబాబు , ముఖ్య నాయకులు కిరణ్ , దుర్గారావు మరియు స్థానిక జనసేన కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండండి..

## యువతకు పీఎంపీల పిలుపు

**పిఠాపురం,(ప్రజా సీమ )**

డ్రగ్స్ మహమ్మారి నుంచి యువతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలని పలువురు వైద్య నిపుణులు పిలుపునిచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) రాష్ట్ర కమిటీ సూచనల మేరకు కాకినాడ జిల్లా పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల ఆధ్వర్యంలో ఆదివారం డ్రగ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.పిఠాపురంలోని విరవాడ రోడ్డులోని జోగా గనిరాజు తోట నుంచి ప్రారంభమైన ర్యాలీ పాదగయ వరకు కొనసాగింది. ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ జోగా వీర బాలాజీ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తుల జీవితాలతో పాటు కుటుంబాలు కూడా నాశనమవుతాయని అన్నారు. మత్తుతో స్నేహం చేసేవారు చివరకు ఒంటరిగా మిగిలిపోతారని హెచ్చరించారు. యువత డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.అనంతరం జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు జేవీవీ సూర్యనారాయణ మూర్తి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ జోగా వీర బాలాజీ అధిక రక్తపోటు, మధుమేహం, సీజనల్ వ్యాధులపై పీఎంపీలకు అవగాహన కల్పించారు.న్యూరాలజిస్ట్ డాక్టర్ డి. కృష్ణ హస్కర్ మెదడు, వెన్నుపాముకు సంబంధించిన రుగ్మతలను వివరించి, పక్షవాతం బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సతీష్ వర్షాకాలంలో చిన్నారులకు వచ్చే వ్యాధుల గురించి వివరించారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ వెంకటేష్ రెడ్డి మారుతున్న జీవనశైలి కారణంగా పెరుగుతున్న గుండె జబ్బులపై అవగాహన కల్పించారు. గుండె వ్యాధులను పీఎంపీలు ప్రాథమిక దశలో ఎలా గుర్తించాలి, ఎలాంటి ప్రాథమిక వైద్యం అందించాలనే అంశాలను



వివరించారు. యూరాలజిస్ట్ డాక్టర్ కరుణాకర్ కిడ్నీలో రాళ్లు, మూత్రాశయం, మూత్రనాళానికి సంబంధించిన సమస్యలను వివరించారు.అనంతరం రాష్ట్ర గౌరవ సలహాదారు కోన చిన్నారావు, రాష్ట్ర మీడియా కన్వీనర్ బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు జేవీవీ సూర్యనారాయణ మూర్తి, జిల్లా కార్యదర్శి ఎండీ తానీషా, జిల్లా కోశాధికారి కె. శ్రీనివాసరావుల పర్యవేక్షణలో గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల నూతన కమిటీలను ఎన్నుకున్నారు.గొల్లప్రోలు మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా జి. శ్రీనివాస్, కార్యదర్శిగా సీహెచ్ సూర్యనారాయణ, కోశాధికారిగా జే. సత్యనారాయణ ఎన్నికయ్యారు. యు.కొత్తపల్లి మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా మామిడి సూరిబాబు, కార్యదర్శిగా జాన రాజాలింగం, కోశాధికారిగా వడెగే ప్రసాద్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ అధ్యక్షులు సిహెచ్ ఏడుకొండలు, ఆర్. వినాయక్ కుమార్, రెహమాన్ షరీఫ్, రహమాన్ ఖాన్, మట్టా రమేష్, కోలా లక్ష్మీనారాయణ, దాసరి ప్రసాద్, పండు అప్పారావు, ఎం. నాని, పేరూరి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధికి మీడియా,పోలీస్ శాఖ సమిష్టి కృషి అవసరం

- మదనపల్లె డీఎస్పీ బుచ్చిరాజు,విశ్రాంత డీఎస్పీ సుకుమార్ బాబు స్పష్టం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మీడియా,పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేసినప్పుడే సమాజం సరైన మార్గంలో నడుస్తుందని మదనపల్లి డి.ఎస్.పి బుచ్చిరాజు,విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబులు పేర్కొన్నారు.ఆదివారం మదనపల్లి ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను నిర్భయంగా ప్రచురించి వారికి అండగా మీడియా నిలవాలన్నారు.పాత్రికేయులు ప్రశాంతంగా పనిచేసినప్పుడే ప్రజలకు సత్వర న్యాయం లభిస్తుందన్నారు.పాత్రికేయ వృత్తి ఒడిదొడుకులతో కూడిన ప్రయాణమన్నారు.వారి సేవలను ఎంత కొనియాడినా తక్కువేనన్నారు.సమాజంలో నాలుగో స్తంభంగా పిలుస్తారని,వారిని ప్రతి ఒక్కరు గౌరవించుకోవాలన్నారు.మదనపల్లి పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణకు మదనపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు సహకరించాలని కోరారు.సమాజానికి మేలు చేయడంలో మదనపల్లి ప్రెస్ క్లబ్ నూతన ఒరవడిని సృష్టించాలని వారు ఆకాంక్షించారు.అనంతరం డిఎస్పి బుచ్చిరాజు,విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు దంపతులను పాత్రికేయులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.




# అదిత్య కళాశాల మరియు స్మార్ట్‌బ్రిడ్జ్ లిమిటెడ్ సంస్థల మధ్య ఎంఓయు

- కళాశాల యాజమాన్యం హర్షం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పుంగనూరు రోడ్డులోని అదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఎసిఈఎం) మదనపల్లె మరియు స్మార్ట్ బ్రిడ్జి ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య విద్యా - పరిశ్రమ అనుసంధానాన్ని బలోపేతం చేసే దిశగా అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదిరింది.ఈ ఎంఓయు ద్వారా కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్,గెస్ట్ లెక్చర్స్,పరిశ్రమ ఆధారిత శిక్షణ కార్యక్రమాలు, విద్యార్థుల ప్రాజెక్టులు ,ఇంటర్న్‌షిప్‌లు మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు అవకాశం కల్పించనున్నారు .స్మార్ట్ బ్రిడ్జ తరఫున కె.సాయి ప్రియ,అసోసియేట్ పార్టనర్షిప్స్,ఈ విద్యా-పరిశ్రమ భాగస్వామ్యంలో కీలకంగా వ్యవహరించనున్నారు. స్మార్ట్ బ్రిడ్జి నిపుణుల సహకారంతో విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన ప్రాక్టికల్ శిక్షణ,ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం మరియు సాంకేతిక నైపుణ్యాలను అందించనున్నారు. ప్రత్యేకంగా కృత్రిమ మేధ,మెషిన్ లెర్నింగ్ ,డేటా సైన్స్ ,జనరేటివ్ ఏఐ,క్లౌడ్ కంప్యూటింగ్,ఐఓటి,సైబర్ సెక్యూరిటీ తదితర అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో విద్యార్థులకు పరిశ్రమ ఆధారిత శిక్షణ అందించడంతోపాటు,వాస్తవ సమస్యల ఆధారంగా ప్రాజెక్టులను రూపొందించేలా ప్రోత్సహిం చనున్నారు. అలాగే ఎసిఈఎమ్ అధ్యాపకుల కోసం ఎఫ్.డి.పిలు,గెస్ట్ లెక్చర్స్ మరియు నిపుణుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు బోధనా నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేయనున్నారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల యాజమాన్యం ప్రోత్సహిస్తూ, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ ఆర్.రామ మోహన్ రెడ్డి,ప్రెసిడెంట్ ఎం. నాగమల్లా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యాల విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ అనుసంధానం మరియు ఉపాధి అవకాశాలను పెంపొందించే ఇలాంటి భాగస్వామ్యాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వివిఎన్ భాస్కర్




డీన్ - అకాడమిక్స్,డాక్టర్ ఎం. డి షఫీ హెచ్.ఓ.డి ఏఐ అండ్ డి మరియు డాక్టర్ ఎం.రోషిణి హెచ్.ఓ.డి - సీఎస్ఈ (ఏఐ),ఇతర విభాగాల ప్రతినిధులు పాల్గొని,విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఈ ఎంఓయు ద్వారా లభించే అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోనున్నారు.ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌లు,పరిశ్రమ ఆధారిత ప్రాజెక్టులు,ప్రాక్టికల్ ట్రైనింగ్, నైపుణ్యాభివృద్ధి మరియు ఉద్యోగావకాశాలకు అవసరమైన సాంకేతిక సామర్థ్యాల పెంపుకు మరింత ప్రాధాన్యం ఇవ్వనున్నారు.అదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మరియు స్మార్ట్ బ్రిడ్జి ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ఏర్పడిన ఈ భాగస్వామ్యం ద్వారా విద్య--పరిశ్రమ అనుసంధానం మరింత బలోపేతం కావడంతోపాటు,భవిష్యత్ సాంకేతిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి.పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు - ఆవిష్కరణాత్మక ఆలోచనలు - మెరుగైన ఉపాధి అవకాశాలు అనే లక్ష్యంతో ఈ భాగస్వామ్యం కొనసాగనుంది.

# ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా “ప్రబంధ--2కే26” మేనేజ్‌మెంట్ మీట్

**కరీంనగర్ ఆగస్టు 24(ప్రజా సీమ) :**

ఆల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ మేనేజ్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో “ప్రబంధ--2కే26” మేనేజ్‌మెంట్ మీట్‌ను ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి శాతవాహన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ డా. ఎన్. రంగ ప్రసాద్ ముఖ్య అతిథిగా, ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ మల్లారెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం డా. రంగ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు అకడమిక్స్, ఇతర కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని భవిష్యత్తులో ఉద్యోగాలు కోరేవారిగా కాకుండా ఉద్యోగాలు కల్పించేవారిగా ఎదగాలని ఆకాంక్షించారు.మేనేజ్‌మెంట్ మీట్‌లో మేనేజ్‌మెంట్ క్విజ్, డిబేట్, స్టార్టప్ ఐడియాస్, యాడ్ మేకింగ్ తదితర పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడంతో “ప్రబంధ--2కే26” విజయవంతంగా ముగిసింది.



# మహమ్మద్ ప్రవక్త వస్తు విశేషాలు తిలకించడం సంతోషకరం





## రాజంపేట జనసేన పార్లమెంట్ సమన్వయ కర్త అతికారి కృష్ణ

**సిద్దవటం (ప్రజా సీమ)**

మహమ్మద్ ప్రవక్త వస్తు విశేషాలు తిలకించడం సంతోషకరంగా ఉందని రాజంపేట జనసేన పార్లమెంట్ సమన్వయ కర్త అతికారి కృష్ణ అన్నారు. మండలకేంద్రమైన సిద్దవటం ఫత్తుమియా మస్జీద్ నందు సోమవారం రాత్రి జరిగిన ఆసార్-ఎ-షరీఫ్ ఊరుసు మహోత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఇమాం సయ్యద్ పీర్ బాషా ఖాద్రి హజరత్ సలల్లాహు అలైహి వసల్లం వారి మొయే ముబారక్, తాజ్ ముబారక్, గల్ఫ్ ముబారక్, కమలి ముబారక్, జుబ్బా ముబారక్, మరియు రుమాల్ ముబారక్, సుజని ముబారక్ లను ప్రదర్శించారు. హజరత్ సయ్యద్ అమీరుల్ మోమినీన్ అలి ఇబ్నె అబి తాలిబ్ (రజి. అ.) వారి తాజ్ ముబారక్ జుబ్బా ముబారక్, దస్తార్ ముబారక్ లను తిలకించారు. హజరత్ సయ్యదనా బీబి ఫాతిమా (రజి. అ.) వారి చాదర్-ఎ-ముబారక్ ను, హజరత్ సయ్యద్ ఇమామ్ హుస్సేన్ (రజి. అ.) వారి స్వహస్తముతో వ్రాసిన లేఖ ముబారక్ హజరత్ సయ్యద్ మహబూబ్ ఎ- సుబహాని (ఖుద్సల్లాహు సిర్రహుల్ అజీజ్) వారి తాజ్ ముబారక్, జుబ్బా ముబారక్, శైలి ముబారక్, దస్తార్ ముబారక్, పంఖా ముబారక్, మొయే ముబారక్ లను చూసి 400 సంవత్సరాల కాలం నాటి వస్తు విశేషాలు ఉండడం గర్వంగా ఉందన్నారు. ప్రాచీన వస్తు విశేషాలు భావి తరాలకు అందించేందుకు భద్రపరచిన నిర్వాహకులను ఆయన అభినందించారు. అనంతరం ఆయన్ను ముస్లిం సహోదరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సయ్యద్ హిదాయతుల్లా, మహబూబ్ బాషా, రౌఫ్, కరీముల్లా, బాబి, గౌస్ బాషా, ఎ. చిన్న వెంకటయ్య, విజయ్, పసుపులేటి గంగయ్య, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.





# మహాత్మ జ్యోతి పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ జూనియర్ కళాశాలలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

### విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని

### క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ముందుకు సాగుతూ ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలి

### కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**(ప్రజా సీమ) :**

మునగాల మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలోని మహాత్మ జ్యోతి పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ జూనియర్ కళాశాలలో సోమవారం ఫ్రెషర్స్ డే వేడుకల్లో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడా మరియు సృజనాత్మక కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ముందుకు సాగుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ముందుకు సాగుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల అభివృద్ధికి అన్ని విధాల పాటుపడతానని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం కళాశాల సిబ్బంది ఎమ్మెల్యేలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ ప్రణయ సమన్వయ అధికారి ఈ స్వప్న, కాలేజీ ప్రిన్సిపాల్ కే.శోభారాణి, నేరేడుచర్ల ప్రిన్సిపల్ ఎం .శ్రీనివాస్, ఆత్మకూరు ప్రిన్సిపాల్ జ.వెంకటేశ్వర్లు, చిలుకూరు ప్రిన్సిపాల్ సిహెచ్ .వీరయ్య స్టాఫ్ ఏ .నరేష్, పి గోపాలకృష్ణ, బి.సురేష్, జి ఆదినారాయణ, ఎం శ్రీను, ఎం. రవీందర్, డి. జ్యోతి, మహమ్మ ఫిర్దోజ్ హెల్త్ సూపర్వైజర్ కే నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# వారణాసిపై మరో సంచలన వార్త




వివిధ భాషల కోసం 1600 మంది డబ్బింగ్ అర్టిస్ట్‌లు

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ అడ్వెంచర్ మూవీ 'వారణాసి' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దాదాపు రూ.1,400 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఓ ఆసక్తికరమైన విషయం బయటకు వచ్చింది.'వారణాసి'ని ప్రపంచవ్యాప్తంగా 120కి పైగా దేశాల్లో, 50కి పైగా అంతర్జాతీయ, ప్రాంతీయ భాషల్లో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే ఇంత భారీ స్థాయిలో సినిమాను వివిధ భాషల్లోకి తీసుకెళ్లే విషయంలో రాజమౌళి ప్రత్యేకమైన విధానాన్ని ఎంచుకున్నారట. ప్రస్తుతం సినిమాల డబ్బింగ్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాయిస్ క్లోనింగ్ వంటి టెక్నాలజీలను ఉపయోగించడం పెరుగుతోంది. అయితే 'వారణాసి' విషయంలో మాత్రం రాజమౌళి ఈ విధానానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. నటీనటుల గొంతులోని సహజత్వం, భావోద్వేగాలు, డైలాగ్ డెలివరీలోని తీవ్రత ప్రతి భాషలోనూ ప్రేక్షకులకు సరిగ్గా చేరాలంటే స్థానిక ప్రొఫెషనల్ డబ్బింగ్ ఆర్టిస్టులే కీలకమని రాజమౌళి భావిస్తున్నారట. అందుకే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1600 మందికి పైగా డబ్బింగ్ ఆర్టిస్టులను రంగంలోకి దించుతున్నట్లు సమాచారం. ఆయా భాషలకు సంబంధించిన ఉచ్చారణ, స్థానిక యాస, సంస్కృతికి అనుగుణంగా డైలాగ్స్‌ను రికార్డ్ చేయనున్నారని తెలుస్తోంది. మహేష్ బాబు, ప్రియాంక చోప్రా వంటి ప్రధాన నటుల నటనలోని ఎమోషన్ ఏ భాషలో చూసినా ప్రేక్షకులకు సహజంగా అనిపించేలా ఈ డబ్బింగ్ ప్రక్రియను డిజైన్ చేస్తున్నారట. 50కి పైగా భాషల్లో ఇంత భారీ సంఖ్యలో డబ్బింగ్ ఆర్టిస్టులతో పనిచేయడం భారతీయ సినిమా స్థాయిలో అరుదైన ప్రయత్నంగా మారనుంది. వారణాసి కథాంశం కూడా అత్యంత ఆసక్తికరంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. భూమిని ఢీకొట్టేందుకు దూసుకొస్తున్న ఓ భారీ ఉల్క వల్ల ఏర్పడే ప్రమాదం నుంచి వారణాసితో పాటు ప్రపంచాన్ని రక్షించే సాహసోపేతమైన కథతో ఈ సినిమా సాగుతుందని సమాచారం. మహేష్ బాబు ఇందులో 'రుద్ర' అనే పాత్రలో కనిపించనుండగా.. కథలో భాగంగా వివిధ కాలాల మధ్య ప్రయాణించే సాహసికుడిగా ఆయన పాత్ర ఉండబోతుందని టాక్. భారతీయ పురాణాలు, సనాతన సంస్కృతి అంశాలను ఆధునిక గ్లోబల్ అడ్వెంచర్ కథతో కలిపి రాజమౌళి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. 'వారణాసి' షూటింగ్ ఇప్పటికే హైదరాబాద్, ఒడిశా, ఆఫ్రికాలోని కెన్యా తదితర ప్రాంతాల్లో జరిగింది. అంతేకాదు.. అంటార్కిటికాలో షూటింగ్ జరుపుకున్న తొలి భారతీయ చిత్రంగా ఈ సినిమా ప్రత్యేక గుర్తింపు దక్కించుకుంది.

# విడుదలకు ముందే టాక్సిక్ రికార్డులు




యశ్ కథానాయకుడిగా గీతు మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'టాక్సిక్: ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్‌లో సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. ఆగస్టు 21న ప్రారంభమైన బుకింగ్స్‌కు ప్రేక్షకుల నుంచి భారీ స్పందన లభిస్తుండటంతో.. విడుదలకు ముందే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. తాజా ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం తొలి రోజు కోసం భారత్‌లో డైరెక్ట్ అడ్వాన్స్ బుకింగ్స్‌లో రూ.21.5 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇప్పటి వరకు 13,591 షోలకు గాను దాదాపు 5.55 లక్షల టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. ఇక హోల్డ్‌లో ఉంచిన సీట్లతో కలిపి చూస్తే ఈ మొత్తం ఏకంగా రూ.30.14 కోట్లు దాటాయని ట్రేడ్ వర్గాల చెబుతున్నాయి. ముఖ్యంగా హోమ్ స్టేట్ కర్ణాటకలో ఈ సినిమా బుకింగ్స్ అగ్రస్థానంలో కొనసాగుతు న్నాయి. అక్కడ ఇప్పటికే రూ.10 కోట్లకు పైగా వసూళ్లు నమోదైనట్లు వార్తలు వస్తున్నాయి. పాన్-ఇండియా స్థాయిలోనే కాకుండా ఓవర్సీస్‌లోనూ 'టాక్సిక్' మేనియా కనిపిస్తోంది. హిందీ బెల్ట్‌లో ఇప్పటికే రూ. 7.35 కోట్లకు పైగా బుకింగ్స్ జరగగా, నార్త్ అమెరికా (యూఎస్) ప్రీమియర్ బుకింగ్స్ ద్వారా 1.63 లక్షల డాలర్ల (రూ.1.56కోట్లు) వసూళ్లు వచ్చాయి. విదేశాల్లో ఈ సినిమా 260 లొకేషన్లలో, 709 ప్రాంతాల్లో రిలీజ్‌కానుంది.

# మహాకాళిలో శుక్రాచార్యుడి పాత్ర పరిచయం



బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా శుక్రాచార్యుడిగా కనిపించనున్న చిత్రం 'మహాకాళి' సినిమాకు పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో శుక్రాచార్యుడి పాత్రను పరిచయం చేస్తూ 'శుక్రాచార్య వార్ క్రై' అనే క్యాప్షన్‌తో ఓ పవర్‌ఫుల్ వీడియోను పంచుకున్నారు. ఇందులో శ్రియా రెడ్డి మహాకాళిగా నటించారు. వచ్చే ఏడాది జనవరి 8న ఈ సినిమా విడుదల కానున్నట్లు టీమ్ తెలిపింది. 'హను మాన్'తో పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ.. తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి మరో భారీ మైథలాజికల్ ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. అదే 'మహాకాళి'. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, క్యారెక్టర్ లుక్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచగా.. తాజాగా విడుదలైన గ్లింప్స్ ఆ హైప్‌ను మరింత పదింతలు చేసింది. భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఫీమేల్ సూపర్ హీరో మైథలాజికల్ ఎపిక్‌గా 'మహాకాళి' రూపొందుతోంది. 'మహాకాళి' గ్లింప్స్‌తో గూస్‌బంప్స్.. శుక్రాచార్యుడి వార్ క్రైతో పాన్ ఇండియా సంచలనం! 'హను మాన్'తో పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ.. తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి మరో భారీ మైథలాజికల్ ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. అదే 'మహాకాళి'. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, క్యారెక్టర్ లుక్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచగా.. తాజాగా విడుదలైన గ్లింప్స్ ఆ హైప్‌ను మరింత పదింతలు చేసింది. భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఫీమేల్ సూపర్ హీరో మైథలాజికల్ ఎపిక్‌గా 'మహాకాళి' రూపొందుతోంది. తాజాగా 'శుక్రాచార్య వార్ క్రై' పేరుతో విడుదల చేసిన వీడియో ఆద్యంతం గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది. ఓ అమ్మవారి ఆలయంలో పసిబిడ్డను వదిలివేయడంతో గ్లింప్స్ ప్రారంభమవుతుంది. అక్కడి నుంచి కథ రాక్షసుల రాజగురువైన శుక్రాచార్యుడు చేసే భీకర తపస్సు, ఆయన ప్రతీకార సంకల్పం వైపు సాగుతుంది.క్షీరసాగర మథనం సమయంలో రాక్షసులకు అమృతం దక్కకుండా చేసి, రాక్షస జాతి వినాశనానికి కారణమైన శ్రీ మహావిష్ణువుపై శుక్రాచార్యుడు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు గ్లింప్స్‌లో చూపించారు. శుక్రాచార్యుడి పాత్రలో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా పవర్‌ఫుల్‌గా కనిపించారు. కేవలం 14 రోజుల్లో అసుర విజయ ఘోష సమస్త బ్రహ్మాండంలో ప్రతిధ్వనించేలా చేస్తానంటూ ఆయన చేసే ప్రతిజ్ఞ కథపై మరింత ఆసక్తిని పెంచుతోంది. అసలు ఆ 14 రోజుల ప్లాన్ ఏమిటి? రాక్షసుల విజయానికి శుక్రాచార్యుడు ఎలాంటి శక్తులను ఉపయోగించబోతున్నాడు? అతని భీకర సంకల్పాన్ని అడ్డుకోవడానికి మహాకాళి ఎలా అవతరిస్తుంది? అనే ప్రశ్నలను గ్లింప్స్ ప్రేక్షకుల ముందుంచింది. గ్లింప్స్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది మహాకాళి రౌద్ర రూపం. నల్లని వర్ణం, ముక్కుపుడక, ఉగ్ర స్వరూపంతో అమ్మవారిని అత్యంత శక్తిమంతంగా చూపించారు.

# రాకాలో ఐశ్వర్యలక్ష్మి నెగెటివ్ షేడ్ అంటూ ప్రచారం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'రాకా' పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. భారీ బడ్జెట్‌తో, అంతర్జాతీయ స్థాయి టెక్నీషియన్స్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా ఈ సినిమాలో నటి ఐశ్వర్య లక్ష్మి కూడా కీలక పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, 'రాకా'లో ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా కాకుండా విభిన్నమైన, ప్రాధాన్యత ఉన్న పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆమె పాత్రలో నెగిటివ్ షేడ్స్ ఉంటాయని సినీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. అయితే ఆమె పాత్ర ఎలా ఉంటుంది? అల్లు అర్జున్ పాత్రతో ఆమెకు ఉన్న సంబంధం ఏమిటి? అనే విషయాలపై చిత్రబృందం ఇంకా ఎలాంటి అధికారిక వివరాలు వెల్లడించలేదు. ప్రస్తుతం ముంబైలో ఈ చిత్ర షూటింగ్ జరుగుతుండగా, త్వరలోనే ఐశ్వర్య లక్ష్మి కూడా షూటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉందని సమాచారం. ఆమె పాత్రకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో బయటకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ భారీ ప్రాజెక్టులో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఆమెతో పాటు టాలెంటెడ్ నటి మృణాల్ ఠాకూర్, యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ కూడా సినిమాలో కీలక పాత్రల్లో కనిపించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇలా ఒకే సినిమాలో పలువురు ప్రముఖ హీరోయిన్లు భాగం కావడం సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. అయితే ఈ నటీనటుల పాత్రలపై చిత్రబృందం నుంచి పూర్తి స్థాయి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 'రాకా' కథ మాఫియా నేపథ్యంలో సాగుతుందని ప్రచారం జరుగుతోంది. ఓ పవర్‌ఫుల్ డాన్ చుట్టూ తిరిగే ఈ కథలో అల్లు అర్జున్ అత్యంత స్టైలిష్, మాస్ అవతార్‌లో కనిపించనున్నారని టాక్. ముఖ్యంగా అట్లీ సినిమాల ప్రత్యేకతగా నిలిచే భారీ యాక్షన్ ఎపిసోడ్స్ ఈ చిత్రంలో ప్రధాన ఆకర్షణగా ఉంటాయని తెలుస్తోంది.




# 80 కోట్ల మార్క్ దాటిన ఇరుముడి




రవితేజ నటించిన తాజా చిత్రం 'ఇరుముడి' బ్లాక్‌బస్టర్ హిట్‌గా రికార్డులు సృష్టిస్తోంది. తమిళంలో ఈ సినిమాకు విశేష ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా చెన్నైలో జరిగిన ఈవెంట్‌లో రవితేజ మాట్లాడుతూ.. తన సినీ ప్రయాణం ఈ నగరంలోనే ప్రారంభమైందని తెలిపారు. 'ఇరుముడి'కి జీవీ ప్రకాశ్ హృదయంతో సమానం. ఎడిట్ రూమ్‌లో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ (నేపథ్య సంగీతం) లేకుండా చూసినప్పుడే.. ఇది విజయం సాధిస్తుందని అర్థమైంది. ÷-లకైమాక్స్ చూసిన తర్వాత థియేటర్‌లలో మగవారితో పాటు చిన్న పిల్లలు కూడా భావోద్వేగానికి గురవుతున్నారు. ఆ దృశ్యాలు నిజంగా హృదయాన్ని హత్తుకుంటున్నాయి' అని రవితేజ అన్నారు. ప్రియా భవానీ శంకర్ గొప్ప నటి అని ప్రశంసించారు. ఈ సినిమా తెలుగులో విజయం సాధించినట్లే.. తమిళంలోనూ కచ్చితంగా సూపర్ హిట్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.'ఇరుముడి' చిత్రానికి ఓవర్సీస్‌లోనూ మంచి స్పందన వస్తోంది. నార్త్ అమెరికాలో వన్ మిలియన్ డాలర్ల గ్రాస్ మార్క్‌ను చేరుకుని రికార్డు సృష్టించింది. ఈ క్లబ్‌లో చేరిన రవితేజ మొదటి చిత్రం ఇదే కావడం విశేషం. ఇక మూడు రోజుల్లోనే ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.80 కోట్లు వసూలు చేసినట్లు చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది.

# 'దృశ్యం 3'కు టైటిల్ ఫిక్స్.. ఇదే హిందీలో చివరి ఫ్రాంచైజీనా?

బాలీవుడ్‌లో సూపర్‌హిట్‌గా నిలిచిన 'దృశ్యం' ఫ్రాంచైజీ మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. అజయ్ దేవగణ్, టబు ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న 'దృశ్యం 3' పై తాజాగా కీలక అప్‌డేట్ వచ్చింది. మేకర్స్ సినిమా అధికారిక టైటిల్‌ను ప్రకటిస్తూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఇప్పటివరకు 'దృశ్యం 3'గా ప్రచారంలో ఉన్న ఈ సినిమాకు 'దృశ్యం 3: ది కంక్లూజన్ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్‌లోనే 'ది కన్‌క్లూజన్' అని పేర్కొనడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అంటే అజయ్ దేవగణ్ నటిస్తున్న హిందీ 'దృశ్యం' కథకు ఈ సినిమాతో ముగింపు పలకనున్నారా? అనే చర్చ మొదలైంది. ఇప్పటికే ఈ చిత్రాన్ని 2026 అక్టోబర్ 2న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. 'దృశ్యం 2'కు దర్శకత్వం వహించిన అభిషేక్ పాఠక్‌నే మూడో భాగాన్ని కూడా తెరకెక్కిస్తున్నారు.'దృశ్యం 3' విషయంలో మేకర్స్ మొదటి నుంచీ ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. ఈ సినిమా ఒరిజినల్ మలయాళ వెర్షన్‌కు సీన్ బై సీన్ రీమేక్‌గా ఉండదని తెలిపారు. ముఖ్యంగా కథలోని కీలక ఘట్టాలతో పాటు క్లైమాక్స్ కూడా హిందీ వెర్షన్‌లో పూర్తిగా భిన్నంగా ఉండబోతున్నట్లు సమాచారం. దీంతో విజయ్ సల్గావ్‌కర్ కుటుంబం కథను హిందీ వెర్షన్‌లో ఎలాంటి ముగింపుతో తీసుకురాబోతున్నారనే ఆసక్తి నెలకొంది. ఇక్కడే అసలు ఆసక్తికరమైన విషయం ఉంది. మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో రూపొందిన మలయాళ 'దృశ్యం' ఫ్రాంచైజీ నాలుగో భాగం వైపు అడుగులు వేస్తోంది. మరోవైపు అజయ్ దేవగణ్ నటిస్తున్న హిందీ ఫ్రాంచైజీ మాత్రం 'దృశ్యం 3: ది కన్‌క్లూజన్'తో ముగుస్తున్నట్లు టైటిల్ ద్వారా సంకేతాలు ఇస్తోంది.




Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma